Sharp News
తెలుగు జాతీయ
దినపత్రికలో ప్రకటనల
కోసం సంప్రదించండి
V.V. Sharma,
Editor - Mob No:
8466099201


శనివారం, ఏప్రిల్ 5, 2025 వెల: 5 రూ/.
సంపుటి: 12 సంచిక: 118, పేజీలు - 08

SHARP న్యూస్
జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
(Part Time/Full Time)
రెండు తెలుగు రాష్ట్రాల్లోని జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలకు విలేకరులు కావలెను
అర్హతలు : తెలుగులో రాయడం రావాలి.
సమాజం మీద అవగాహన ఉండాలి.
Send your Resumes to : Whats app No:
8985483063 (Don't call)
mail id :sharpnews2012@gmail.com

ఎడిటర్ : V.V.శర్మ

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



నేపాల్‌లో
స్వల్ప భూకంపం
2లో..



ఏపీ ప్రాజెక్టులపై
సుప్రీంకోర్టుకు వెళతాం
2లో..



ఇక జగన్ నాకు
డోంట్ కేర్
2లో..



పది నెలల్లోనే ఇళ్ల
పట్టాల హామీని
నిలబెట్టుకున్నా
- నన్ను గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుంటానన్న మంత్రి
2లో..



# మంత్రివర్గ విస్తరణకు
# రెడ్ సిగ్నల్ వేసిందెవరు..?

### - విస్తరణకు అడ్డంకులేంటంటే.?

**హైదరాబాద్** తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఈ నెల 3వ తేదీన జర్నుతుందని అందరూ భావించారు. ఢిల్లీకి పార్టీ నేతలను పిలపించి హైకమాండ్ నేతలు చర్చించడంతో ఇక మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అందరూ అనుకున్నారు. మొత్తం ఖాళీగా ఉన్న ఆరు పోస్టుల్లో నాలుగింటిని ఈ దఫా భర్తీ చేస్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ మాత్రం జరగలేదు. కారణం మాత్రం అనేక మంది అనేకరకాలుగా చెబుతున్నారు. మంత్రి పదవుల కోసం ఎక్కువ మంది పోటీ పడుతుండటం, మంత్రి వర్గ విస్తరణలో పదవులు దక్కకుంటే అసంతృప్తులు పెరిగే అవకాశముందని భావించి వెనక్కు తగ్గిందని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకూ ఇక మంత్రి వర్గ విస్తరణ జరిగే అవకాశాలు కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు.పార్టీని నమ్ముకుని ఏళ్లుగా జెండాను పట్టుకున్న నేతలకు కాకుండా పార్టీలు మారి వచ్చిన నేతలకు మంత్రి పదవులు ఇస్తారని ప్రచారం జరుగుతుండటంతో అధినాయకత్వానికి లేఖలు మీద లేఖలు రాస్తున్నారు. జిల్లాల వారీగా, సామాజికవర్గాల వారీగా ప్రాధాన్యత కల్పించాలని లేఖలు రాస్తున్నారు. చివరకు సీనియర్ నేత జానారెడ్డి సయితం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత ఇవ్వాలని లేఖ రాయడంతో ఒకింత ఇబ్బందికరంగా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు ఎస్టీ సామాజికవర్గం, మాదిగ సామాజికవర్గం నేతలు కూడా తమకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ లేఖలు రాశారు. మరొక వైపు తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టిగా పట్టుబడుతున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే నల్లగొండ జిల్లాకు అత్యధిక పదవులు ఇచ్చినట్లవుతుందని, ఒకే కుటుంబంలో ఇద్దరికి

2లో..

## ఒత్తిడి లేని నైపుణ్యాలతో కూడిన
# విద్య అవసరం

### - విద్యా కమిషన్ సమీక్షలో సీఎం కీలక వ్యాఖ్యలు

- ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశం
- క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలన్న సీఎం
- జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచన



**హైదరాబాద్** నైపుణ్యాలు పెంపొందించే మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడబోమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని సీఎం సూచించారు. ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని హితవు పలికారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వివరించారు. ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల

2లో..

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్
- ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందన్న ఎంపీలు
- ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పేర్కొన్న ఎంపీలు


2లో..



## మీరు కాదు మీ అయ్యలు వచ్చినా
# ఆపలేరు

- సొంత పార్టీ నేతలపై రాజాసింగ్ ఫైర్

2లో..



## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి



# ఉపాధి కార్యక్రమం

- ఉద్యోగాలు వస్తాయనే యువత ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 53 వేల మందికి నియామక పత్రాలు అందించామన్న భట్టి విక్రమార్క
- రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి

2లో..

## సీఎం బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని
# ధ్వంసం చేస్తున్నారు



- విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆవేదన
- వన్యప్రాణుల దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని విజ్ఞప్తి
- ఈ రక్తపు మరకలు రాహుల్ గాంధీ చేతికి అంటాయని వ్యాఖ్య

హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని చిట్టడవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత నిర్దయగా ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దీనివల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ అడవులను ధ్వంసం చేయడంతో ఓ జింక

2లో..

SHARP న్యూస్
జాతీయ తెలుగు దినపత్రిక



# నేపాల్‌లో స్వల్ప భూకంపం

**న్యూఢిల్లీ** పొరుగు దేశం నేపాల్‌లో శుక్రవారం భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం నేపాల్‌లో 5.0 తీవ్రతతో భూకంపం వచ్చింది. నేపాల్‌లో సంభవించిన భూకంపం ప్రభావంతో హిమాలయాలను ఆనుకుని ఉన్న రాష్ట్రాలు, ఢిల్లీలోనూ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రాత్రి 7.52 నిమిషాలకు భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం 20 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. నేపాల్‌లో సంభవించిన భూకంపంతో మనదేశంలోని ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో కూడా భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయ. అయితే, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో 2.6 తీవ్రతతో భూకంపం నమోదైన ఒకరోజు తర్వాత నేపాల్‌లో భూకంపం సంభవించింది. మార్చి 28న మయన్మార్, థాయ్‌లాండ్‌లో భారీ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. మయన్మార్‌లో సంభవించిన భారీ భూకంపం కారణంగా 3 వేలకుపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 5 వేల మంది వరకు గాయపడ్డారు. మరో 341 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. థాయ్‌లాండ్‌లో భూకంపం కారణంగా 30 మందికిపైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు.

## ఏపీ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

**హైదరాబాద్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సన్నబియ్యం పంపిణీ ఒక చరిత్రాత్మక నిర్ణయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఈ పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని ఆయన సూచించారు. శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లబ్ధిదారుడి నివాసంలో భోజనం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సన్నబియ్యం పంపిణీలో అవకతవకలకు ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఇక జగన్ నాకు డోంట్ కేర్

**అమరావతి** ఏపీలో గత ఎన్నికల ముందు నుంచే అన్న వైఎస్ జగన్ తో విభేదిస్తూ వచ్చిన వైఎస్ షర్మిల శుక్రవారం తమ వివాదాలపై ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. జగన్ ను ఇక లెక్క చేసేది లేదంటూ తేల్చిచెప్పేశారు. కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆస్తుల విషయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరుపై మరోసారి షర్మిల నిప్పులు చెరిగారు. "తల్లిపై కేసు వేసిన కొడుకుగా మేనల్లుడి, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ మిగిలిపోతారంటూ వ్యాఖ్యానించారు. తన బిడ్డలకు కుటుంబ ఆస్తులు ఇస్తున్నట్లుగా జగన్ మోహన్ రెడ్డి స్వయంగా ఎంవోయూలో సంతకం పెట్టారని షర్మిల తెలిపారు. కానీ ఇప్పటివరకూ ఎలాంటి ఆస్తులు తనకు ఇవ్వలేదన్నారు. సరస్వతీ సిమెంట్స్ లో తనకు వాటాగా వచ్చిన వాటాల్ని తన తల్లి విజయమ్మకు గిఫ్ట్ డీడ్ చేశారని, కానీ ఇప్పుడు తల్లి మీదే కేసు వేసి మోసం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్ తనను ప్రభావితం చేసే స్థాయి దాటిపోయారని షర్మిల తెలిపారు. ఆయన తనకు ఆస్తులు ఇస్తాడా లేదా అన్నది డోంట్ కేర్ అన్నారు. దానిపై ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికే సరస్వతీ పవర్ వాటాల విషయంలో తల్లి విజయమ్మకు తాను బదిలీ చేసిన గిఫ్ట్ డీడ్ రద్దు చేయాలంటూ జగన్ హైదరాబాద్ లోని కంపెనీల జాతీయ లా ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. తాను గతంలో చెల్లెలు షర్మిలతో సంబంధాలు బాగున్నప్పుడు బదిలీ చేసిన వాటాల్ని ఇప్పుడు రద్దు చేయాలని ట్రిబ్యునల్ ను కోరారు. కానీ విజయమ్మ మాత్రం అవి తమ కుటుంబ ఆస్తులని, వాటిని కోరే అధికారం జగన్ కు లేదని ట్రిబ్యునల్ కు దాఖలు చేసిన అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఈ వివాదం నడుస్తున్న నేపథ్యంలో షర్మిల చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా ఆ కేసు గెలుస్తామన్న ధీమా సడలిపోవడం వల్లే షర్మిల ఇలాంటి వ్యాఖ్యలు చేశారా అన్న చర్చ మొదలైంది. లేకపోతే ట్రిబ్యునల్ తీర్పు రాకముందే షర్మిల ఇలా జగన్ ను డోంట్ కేర్ అంటూ ఎందుకు చెప్పారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా

**అమరావతి** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే నిలబెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలో నిర్వహించిన 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని లోకేశ్ చెప్పారు. నియోజకవర్గంలో 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరి ప్రజలకు తాను ప్రత్యేకంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి, వచ్చే ఏడాది సరిగ్గా అదే తేదీన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. 'ఎన్టీఆర్ సంజీవని' పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినిక్‌లు ఏర్పాటు చేసిన విషయం గుర్తుచేశారు. దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సతో పాటు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని వివరించారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేసినట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం

**హైదరాబాద్** ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు జెన్‌కో ఉద్యోగాలను కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాలను భట్టి విక్రమార్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి యువత పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నెరవేరుస్తూ ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు.

ప్రాజెక్టులలో భూమిని కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, కానీ భూనిర్వాసితులు వృద్ధులైపోయినా ఉద్యోగాలు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఒత్తిడి లేని నైపుణ్యాలతో కూడిన విద్య అవసరం

పంపిణీగురించి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణ ప్రాముఖ్యత గుర్తు చేశారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని వివరించారు.

ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మెరుగ్గా రాణిస్తారు సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో కీలక మార్పులు తీసుకురావాలని సీఎం తెలిపారు. సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ సీఎంకు వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు.

# సీఎం బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి అడవిని ధ్వంసం చేస్తున్నారు

ప్రాణాలు కోల్పోయిందని, ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికి అంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో హెచ్‌సీయూ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు ఒక జింక వచ్చిందని తెలిపారు. జింకను చూడగానే కుక్కలు మొరుగుతూ దానిపై విచక్షణారహితంగా దాడి చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడటంతో హెచ్‌సీయూ విద్యార్థులు, సిబ్బంది వెటర్నరీ ఆసుపత్రికి తరలించారని, కానీ అది మృతి చెందిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయని, వాటిని పట్టణవాసులు ఆదరించి నీళ్లు అందిస్తున్నారని ఆయన చెప్పారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

## మీరు కాదు మీ అయ్యలు వచ్చినా ఆపలేరు

**హైదరాబాద్** తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును పార్టీ అధిష్ఠానం ప్రకటించిన నేపథ్యంలో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో పాత సామాను ఎక్కువైపోయిందని వాళ్లను పంపించేయాలంటూ ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ మరోసారి బహిరంగంగానే కీలక ఆరోపణలు గుప్పించారు. పార్టీలోని నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందంటూ సొంత పార్టీపైనే సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో మేకప్ మేన్, ఆఫీస్ టేబుల్ క్లీనింగ్ చేసే వాళ్లకే అవకాశాలు ఇస్తున్నారంటూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పరోక్షంగా సంచలన ఆరోపణలు చేశారు రాజాసింగ్. బీజేపీలో నిజమైన కార్యకర్తలకు, సీనియర్ నేతలకు అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని కీలక పోస్టులన్ని ఒక్క పార్లమెంట్ పరిధిలోని నాయకులకే వస్తున్నాయని అక్కస్సు వెళ్లగక్కారు. మిగతా పార్లమెంట్లలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు లేరా? అంటూ నిలదీశారు. సీనియర్ నేతలను పక్కకు నెట్టేస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన రాజాసింగ్.. తమను గులాంగిరిలా చూడొద్దని హెచ్చరించారు. మరోవైపు తనను అడ్డుకోవడానికే గౌతమ్ రావుకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారని రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ మాట్లాడుతూ "హిందువులంతా ఒక్కటిగా రామరాజ్యం రావాలనే లక్ష్యంతో నేను శ్రీరామనవమి శోభాయాత్ర తీయబోతున్నాను. కానీ, నాపై ఎన్నో కేసులు పెట్టారు. అయినా, నేను భయపడేది లేదు. నా శోభాయాత్రను బలహీనపరిచేందుకు గౌతమ్ రావు మరో యాత్ర చేస్తున్నారు. అందుకే ఆయనకు టికెట్ ఇచ్చారు. మీరు కాదు, మీ అయ్యలు కూడా వచ్చినా నా రామభక్తుల్ని ఆపలేరు." అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో పెరుగుతున్న అసంతృప్తికి అద్దం పడుతోంది. గత కొంత కాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నాయకత్వంపై బహిరంగంగానే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పార్టీలో తనపై వేధింపులు ఎక్కువవుతున్నాయని తట్టుకోలేకపోతున్నాని పొమ్మంటే పార్టీని వదిలేయటానికి తాను సిద్ధమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు పార్టీలో అవుట్ డేటెడ్ నాయకులు చాలా మంది ఉన్నారని వారికి రిటైర్మెంట్ ఇచ్చేయాలంటూ సంచలన లేఖ రాశారు. అయితే అప్పటి నుంచి రాజాసింగ్ మీద బీజేపీ నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరి ఇప్పుడు కూడా బహిరంగంగానే సంచలన ఆరోపణలు చేయటంతో బీజేపీ నాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

న్యూఢిల్లీ పార్లమెంట్ ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వక్ఫ్ సవరణ బిల్లు 2025పై కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సుప్రీంకోర్టులో అసదుద్దీన్ ఒవైసీ సవాల్ చేశారు. ఈ బిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని కాంగ్రెస్ ఎంపీ జావేద్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా, పార్లమెంటులో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేస్తే అది చట్టం కానుంది. మరోవైపు, వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం లభించిన నేపథ్యంలో దేశంలోని పలు నగరాల్లో ముస్లింలు నిరసనలు చేపట్టారు. కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలో శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. తమిళనాడులో సినీనటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. దీంతో చెన్నై, కోయంబత్తూరు వంటి నగరాల్లో టీవీకే కార్యకర్తలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. నిరసనలు, ఆందోళనలు జరిగే అవకాశం ఉండటంతో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూసేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పారామిలిటరీ బలగాలతో కలిసి శుక్రవారం జామియానగర్, జామియా మిలియా ఇస్లామియాతోపాటు నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. పలు చోట్ల పరిస్థితిని సమీక్షించేందుకు డ్రోన్లను కూడా రంగంలోకి దించారు. దేశంలోని ఇతర నగరాల్లోని శాంతిభద్రతలపై పోలీసు యంత్రాంగం దృష్టి సారించింది.

## మంత్రివర్గ విస్తరణకు రెడ్ సిగ్నల్ వేసిందెవరు.?

మంత్రిపదవులు ఇవ్వడం ఏంటన్న ప్రశ్న ఎదురవుతుంది. మరొకవైపు పార్టీలు మారి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇస్తే తప్పుడు సంకేతాలు పంపినట్లవుతుందని అంటున్నారు. జీవన్ రెడ్డి, అద్దంకి దయాకర్ లాంటి వాళ్లను కాదని, ధనబలం ఉన్నగడ్డం వివిక్, కోమటిరెడ్డి రాజగోపాల్ కు మంత్రి పదవులు ఇస్తారని జరుగుతున్న ప్రచారంపై కూడా క్యాడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్న భావనలో హైకమాండ్ నేతలు ఉన్నట్లు కనపడతుంది. అందుకే కొన్నాళ్లు మంత్రి వర్గ విస్తరణను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు కొందరు చెబుతున్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

**- కాంగ్రెస్ నేత దుద్దిల్ల శీను బాబు.**



**కమాన్ పూర్** రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలి అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నేత దుదిల్ల శీను బాబు అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ మరియు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో శీను బాబు విశ్వతంగా పర్యటించారు. గురువారం రాత్రి కమాన్ పూర్ మండలం సిద్ది పల్లె గ్రామాల లో శీను బాబు వీధిలో తిరుగుతూ విజయ్ బాబు జై భీమ్ జై సమిధన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ జై బాబు జై భీమ్ జై సమిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఆకుల ఓదెలు, జెమిని గౌడ్, గాండ్ల మోహన్ రాజు రెబల్, బిల్లా కృష్ణ, భద్రపు శంకర్, కుచన రవి, కోల నరసయ్య గౌడ్, చొప్పరి శేఖర్, లల్లు, ఇరుగు రాళ్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి

**విజయవాడ :** టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకోని కొలికిపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు. చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహాం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసినేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది. పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యలు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గంలో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాడర్కు హామీ ఇచ్చారు దీంతో కొలుకుపూడి శ్రీనివాస్ కు గట్టి వార్నింగ్ ఇవ్వటానికి అధిష్టానం సిద్ధమవుతున్నట్టుగా పార్టీ వర్గాల నుంచి ప్రచారం జరుగుతుంది. లేదా కొలికపోటుకు ప్రత్యామ్నాయంగా ఏమన్నా తిరువూరులో పార్టీ క్యాడర్ కోసం చర్యలు చేపట్టే అవకాశాలు ఉంటాయా అనేది కూడా చర్చ జరుగుతుంది.

## నాసిరకం బియ్యం సరఫరా... ప్రజల మండిపాటు

**మండపేట** మండపేట లో ఈ నెల సరఫరా చేసిన పి డీ ఎఫ్ బియ్యం నాసిరకం గా వుందని ప్రజలు ఆరోపించారు. మండపేట 11 వ వార్డు లో ఏప్రిల్ నెల లో సరఫరా చేసిన కోటా బియ్యం కడిగితేనే నూక మాదిరి తయారు అవుతుందని అక్కడి స్థానికులు ఆరోపించారు. ఆ వార్డు కు చెందిన చంద్రు సత్యనారాయణ ఆ బియ్యాన్ని కడిగి మీడియా కు చూపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన బియ్యం ఇచ్చేవారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఈ సారి కొత్త బియ్యం సరఫరా చేశారని నాణ్యత లేని బియ్యం పేదలకు సరఫరా చేశారని మండి పడుతున్నారు. బియ్యం సరఫరా వాహనం వద్దే అమ్ముకునే వారికి డబ్బులు వచ్చేస్తున్నాయని, పేదలు మధ్యతరగతి ప్రజలకు ఇదే అన్నం అని అవేదన వ్యక్తం చేశారు. బియ్యం నీటి లో కడిగిన వెంటనే నూక మాదిరి గా అవుతుంది. బియ్యం ముద్దగా ఉడుకుతుంది. దీంతో తినే అవకాశం లేకుండా పోతుందని చెబుతున్నారు. నాణ్యత పరిశించాల్సిన అధికారులు తీరు ను ప్రశ్నిస్తున్నారు. పేదల బియన్ని యదేచ్ఛగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న పట్టించుకోవడం లేదని విమర్శలు వున్నాయి. దీనిపై పౌర సరఫరాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే నెల లో అయినా నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.


## రోడ్డు మీద బైక్ స్టంట్ ఇద్దరిపై కేసు నమోదు



**రాయచోటి** రాయచోటి మదన పల్లె రూట్లో బైక్ పై స్టంట్ చేసిన ఇద్దరి యువకులపై కేసు నమోదు అయింది. గురువారం నం సాయంత్రం రాయచోటి మదనపల్లి రూట్లో స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్ లు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని పోలీసులు వెల్లడించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా నిందితుడిగా చేర్చారు. మైనర్లకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్లకు ఎలాంటి బైక్స్ ఇవ్వకూడదని పోలీసులు సూచించారు.

## అమరావతిలో రూ.600 కోట్లతో

# ఎన్టీఆర్ ఐకాన్



**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతిలో మరో కీలక నిర్మాణానికి ముందడుగు పడింది. ప్రవాసాంధ్రుల కోసం ఏపీఎన్ఆర్టీ సొసైటీ సంస్థ 'ఎన్ఆర్ ఐకాన్' పేరుతో మూడు దశల్లో (5 ఎకరాల విస్తీర్ణం) 36 అంతస్తుల భారీ భవనానికి సంబంధించి ఫౌండేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది. దాదాపు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో జంట టవర్లుగా దీన్ని నిర్మించనున్నారు. ఇందులో నివాస ఫ్లాట్లను, కార్యాలయ ప్రాంతాన్నీ వారికే విక్రయిస్తారు

## టీటీడీకి రెండు మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లు విరాళం

**తిరుమల :** తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.45 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన రెండు బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో కూడా క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ వాహనాలతో ఒకేసారి 03వేల మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేయవచ్చన్నారు. ఈరోజు నుండి ఈ వాహనాలను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దాతలు ప్రస్తుతం రెండు వాహనాలను విరాళంగా ఇచ్చారని, మరో వాహనం డిజైనింగ్ లో ఉన్నందున త్వరలో అందివ్వనున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్ ఛార్జ్ డీఐ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

# గెస్ట్‌హౌస్ స్థలం ప్రభుత్వానిదే

### - తేల్చిన అధికారులు

**ధర్మవరం:** వైకాపా నేత, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ స్థలం రాష్ట్ర ప్రభుత్వ భూమిగా అధికారులు గుర్తించారు. గుర్రాల కొండపై కేతిరెడ్డి గెస్ట్‌హౌస్ నిర్మించుకున్నారు. గెస్ట్‌హౌస్ నిర్మించిన స్థలం ప్రభుత్వ భూమి కాదని గతంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సవాల్ చేశారు. రెండున్నర ఎకరాల అసైన్డ్ భూమిని కుటుంబసభ్యుల పేరుతో రిజిస్టర్ చేసినట్లు తాజాగా అధికారులు గుర్తించారు. భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీఆర్‌వోలు వెళ్లగా.. కొండపైకి వెళ్లే మార్గంలో గేటు వేసి ఉండడంతో వీఆర్‌వోలు వెనుదిరిగారు.


## ఈ మూల మలుపు ప్రమాదాలకు పిలుపు

### - ఏం ఆఫీస్ మూలమలుపు అంటేనే అందరికీ భయం.
### - నాలుగు లైన్ల రోడ్ల పైన నిత్యం ప్రమాదాలే.




**గోదావరిఖని :** జి ఎం కాలనీ మూలమలుపు నిత్యం ప్రమాదాలకు నిలయ మైంది. నాలుగు లైన్ల రాజీవ్ రహదారి అయినప్పటికీ ఎప్పుడు నిత్యం ఇక్కడ ప్రమాదాలు ఏర్పడతాయి. సంబంధిత అధికారులు నాలుగు లైన్ల రోడ్ల అయినప్పటికీ ఏలాంటి రక్షణ చర్యలు విస్మరించడంతో ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా మారింది. గత కొద్ది రోజులుగా మూలమలుపు దగ్గర ప్రమాదాల జరుగుతు ఉండడంతో గోదావరిఖనిలో హాట్ టాపిక్ గా మారింది. గోదావరిఖని జిఎం కాలనీలోని మూల మలుపు పేరు వినగానే స్థానిక ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. గోదావరిఖని నుండి మంచిరాల వైపు మరియు మహారాష్ట్ర నిత్యం భారీ వాహనాలు బస్సు, లారీలు, ఆటోలు, బైకులు నిత్యం రోడ్డు రద్దీగా ఉండే ఈ ప్రాంతం. రాజీవ్ రహదారి అయిన ఫోర్ లైన్ల పై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఏలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. జిఎం కాలనీ మూల మలుపు వద్ద ఏ ప్పటికి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ట్రాఫిక్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడ లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ జిఎం కాలనీ మూల మలుపు ఎంత ప్రమాదకరమైందంటే గతంలో ఒక వ్యక్తి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మొత్తం మాంసం ముద్దలు అయిన సంఘట గోదావరిఖనిలో కలకలం సృష్టించిన సంఘటనలు ఉన్నాయి. మహారాష్ట్ర మంచిర్యాల, నుండి వచ్చే భారీ వాహనాలు మూలమలుపు మీద బోల్తాపడే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. జిఎం కాలనీ మూల మలుపు వద్ద ఎంతోమంది ప్రాణాల తో పాటు ఆస్తి నష్టం కూడా ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాద నివారణ రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## జగన్మాత కు ప్రత్యేక పుష్పార్చన'



వసంత నవరాత్రుల్లో ఆరవ రోజైన శుక్రవారం శ్రీ కనక దుర్గ అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చన వైభవంగా జరిగింది. కాగడా మల్లెలు, జాజులు, మరువములతో నూతనంగా నిర్మించిన పూజా మండపం ( నటరాజ స్వామి ఆలయ ప్రాంగణం)లో ఉదయం 9 గంటల నుండి పుష్పార్చన వైభవంగా ప్రారంభం అయింది.శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయం నుండి పుష్పాలతో మంగళ వాయిధ్యాలు, వేద మంత్రాలు నడుమ ఆలయ అర్చకులు, సిబ్బంది అర్చన ప్రాంగణంకి వెదురు బుట్టలతో పుష్పాలు తీసుకొని విచ్చేసిన అనంతరం ప్రత్యేక పూజలు ప్రారంభం అయ్యాయి. ఈ పుష్పార్చన కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# చపాట మిర్చికి జి ఐ లభించడం గర్వించదగ్గ విషయం



**నర్సంపేట** చాపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయి జి ఐ సర్టిఫికెట్ రావడం గర్వించదగ్గ విషయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నాడు.శనివారం తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం ఎఫ్ పి ఓ డైరెక్టర్లు,సభ్యులు పెద్దిని శాలువా కప్పి సన్మానించారు.అనంతరం పెద్ది మాట్లాడుతూ,చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో 2019 లో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా ఐ పి ఓ ఇండియన్ పేటెంట్ ఆఫీస్ తాజాగా జి ఐ సర్టిఫికెట్ ను జారీచేయడం జరిగిందన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో నల్లబెల్లి,దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారని తెలిపారు.మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా,అధిక ధర లభిస్తుందాన్నారు.గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి,బెంగళూరు నుంచి సైంటిస్ట్ లను పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగిందని అన్నారు.2019 నుండి నర్సంపేట ప్రాంతంలో ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చి కి జి ఐ గుర్తింపు లభించడం కోసం ప్రయత్నించేసామన్నారు. జి ఐ ట్యాగ్ సర్టిఫికెట్ తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యిందని,తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా చపాట వరంగల్ నర్సంపేట మిర్చి నిలిచిందన్నారు.2019 సంవత్సరంలో ఆలోచించినటువంటి ఆలోచనల ఫలితం,అప్పటి ఆలోచనలు ఇప్పుడు ఫలితాలు వచ్చాయన్నారు.అప్పటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను, ఇతర బ్యాంకు అధికారుల అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధికంగా 89 ఎఫ్ పి ఓ లను ఏర్పారు చేశామన్నారు.పార్టీలకు అతీతంగా 24 ఎఫ్ పి ఓ లకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం జరిగిందని తెలిపాడు.మిర్చి ,టర్మరిక్ , వెజిటేబుల్,ప్యాడి తో పాటు ఇతర పంటల సంబంధించి ప్రత్యేక ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసామని,దళిత రైతుల సంబందించిన,గిరిజన రైతులకు సంబంధించిన ఎఫ్ పి ఓ అనేక రకాలైన ఎఫ్ పి ఓ లు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాడు అన్నీ పరిశీలించి రైతులను ఈ ఎఫ్ పి ఓ సంగాల కిందికి తీసుకురావడం జరిగిందన్నారు.నర్సంపేట నియోజకవర్గం లో 32,000 మంది రైతులను 89 ఎఫ్ పి ఓ ల ద్వారా ఏకం చేసామన్నారు.అందులో నకిలీ పురుగు మందులు ,బెడద లేకుండా,వాళ్ళే బిజినెస్ నిర్వహించుకోవడం నకిలీ విత్తనాల బెడద లేకుండా,వారే విత్తనాల వ్యాపారం చేసుకోవడం,విత్తనాలు తయారు చేయడం జరుగుతుందని తెలిపాడు.2 ప్లాంట్లను 60 లక్షల రూపాయలతో ఉచితంగానే ప్రభుత్వ సొమ్ముతో బుధరావుపేట గ్రామంలో ఒకటి,నర్సంపేట పట్టణంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందులో ప్రత్యేకంగా మిర్చి ఎఫ్ పి ఓ తిమ్మంపేట,ప్రత్యేకంగా ఇవాళ దేశంలో నే గుర్తింపు పొందినటువంటి ఎఫ్ పి ఓ గా మన ముందు కనిపిస్తుందన్నారు.మన ప్రాంతంలో ముఖ్యంగా పూర్వపు వరంగల్ జిల్లాలో ముఖ్యంగా భూపాలపల్లి,ములుగు,మహబుబాద్ తో పాటు, వరంగల్, హన్మకొండ జిల్లాలలో కూడా ఎక్కువగా,రైతులు పండిస్తున్నారని తెలిపాడు.ప్రత్యేకదృష్టి పెట్టి చపటా మిర్చికి, భౌగోళిక గుర్తింపు కోసం ఆనాడే మూడు సంవత్సరాల ఆడిటి పూర్తి చేసిన తిమ్మంపేట మిర్చి ఎఫ్ పి ఓ ద్వారా హార్టికల్చరర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా చెన్నైలో ఉన్నటువంటి సంస్థకు అప్లికేషన్ పెట్టించమన్నారు.దానికి సంబంధించిన అన్ని రకాల వివరాలు , సమావేశాలు, సమీక్షలు, పేపర్ వర్క్ గత మూడు సంవత్సర కృషితో జరిగిందన్నారు.ఇవాళ ఆ కృషి ఫలితాన్ని ఇచ్చిందని,చాలా సంతోషంగా, ఆనందంగా ఉందన్నారు.ఇవాళ జియాలజీలకల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు అనేది వరంగల్ చపాట మిర్చికి రావడం అందులో కృషి ఫలించడం చాలా సంతోషంగా ఉందని, ఆ ఎఫ్ పి ఓ కి అభినందనలు తెలియచేశాడు.దానితో పాటు ఇవాళ స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హార్టికల్చరర్ ద్వారా పంటలు పండించే హార్టికల్చరర్ పంటల రైతులకి , సంబంధించి అనేక రకాల సబ్సిడీలు,హక్కులు, అనుభవాలు,శాస్త్రవేత్తల సలహాలు,సూచనలు అన్నీ అన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,సంబంధించిన మిర్చి అసోసియేషన్,స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి , సేవలను కొనియాడారు.ఈ స్థాయికి రావడానికి సంబంధించి అనేక మంది అధికారులు, సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు, పాల్గొన్నారు.

## వైద్యధికారిని విధుల నుండి తొలగించాలి

**నర్సంపేట** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశాపోస్టుల నియామకంలో అవినీతికి పాల్పడినట్లు వచ్చిన వార్త కథనాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు విచారణ చేసి విధుల నుండి బహిష్కరించాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. కొత్తగా ఆశాలను రిక్రూట్ చేసుకోవాలంటే హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ జారీ అయిన తర్వాతే ఆశాల నియామకాలు చేపట్టాలని సర్కిలర్ ఉన్నప్పటికీ,నిబంధనలకు విరుద్ధంగా అధికారి చేతివాటం తీసుకొని వరంగల్ జిల్లాలో సుమారు 20 మంది ఆశాలను ఎలా రిక్రూట్ చేశారని ప్రశ్నించారు.

ఇన్చార్జి జిల్లా నర్సింగ్ అధికారిగా తప్పించి తను గతంలో నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విధులను అప్పగించడం శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు ఎలా అవుతుందని, దీని వెనకాల రాజకీయ ఒత్తిడిలు ఉన్నాయని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఉన్న అధికారి ఆశా వర్కర్ల పైన గతంలో కూడా మానసిక ఒత్తిడికి గురిచేసి అనేక ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్,హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు

### - బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావు

**హైదరాబాద్** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.ఎన్.గౌతమ్ రావును బరిలో నిలపాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది. సోషియాలజీలో డాక్టరేట్ పొందిన గౌతమ్ రావు విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఛైర్మన్ గా ఉన్నారు. గతంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ గా పనిచేశారు. ఈ స్థానానికి ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, 25న ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. కాగా ఓటర్లు 110 మంది. ఇందులో ఎంఐఎం బలం 49.పోటీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇప్పటివరకు ప్రకటన జారీ చేయలేదు. దీంతో బీజేపీ నేతలు ఎన్.గౌతంరావును పోటీకి నిల్పి ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంకు తొత్తులనే సందేశం ఇవ్వాలనే భావనతో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## నటుడు మనోజ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలి

**అమరావతి** ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ గారు మరణం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను. మనోజ్ కుమార్ భారతీయ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. తను రూపొందించిన చిత్రాల్లో జాతీయ భావాలను ప్రస్ఫుటంగా... ప్రేక్షకుల మనసుల్ని హత్తుకొనేలా చూపించారు. 'ఉపకార్' చిత్రం ఈ రోజు చూసినా ? నాటి 'జై జవాన్ జై కిసాన్' నినాద నేపథ్యం, ప్రభావం తెలుస్తాయి. రోటీ కపడా ఔర్ మకాన్, క్రాంతి లాంటి చిత్రాలు కూడా అయిదు దశాబ్దాలకు పూర్వం ఉన్న మన సమాజ పరిస్థితులకు అద్దంపడతాయి. దేశం అంటే ప్రేమాభిమానాలు కలిగిన నటుడు, దర్శకుడు అయన. ఆ భావాలే ఆయనకు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపునిచ్చాయి. మనోజ్ కుమార్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు.

## పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి





**నాగర్ కర్నూలు** పదరా మండలంలో విషాదం నెలకొంది. అకాల వర్షానికి పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం లోని వ్యవసాయ పొలంలో వేరుశెనగ పంట కూలీ పనులు చేస్తుండగా పిడుగు పడి కోడోనిపల్లి పల్లి గ్రామానికి చెందిన సుంకరి సైదమ్మ (35) ఈధమ్మ (55) ఇద్దరు మహిళలు మృతి చెందారు. రో మహిళ సుంకరి లక్ష్మమ్మ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

## బీజేపీతో కలిసి బాబు,జగన్,పవన్‌లు

# పోలవరం ప్రాజెక్ట్‌ను చంపేశారు

### - ఫేజ్ 2 అనేది పచ్చి అబద్ధం
### - దాదాపు 22 వేల కోట్ల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీ దెబ్బతీసింది
### - ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మోసం చేయకండి
### - వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ** రాష్ట్ర విభజన తర్వాత విభజన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదు. బీజేపీ గత 10 ఏళ్లుగా మోసం చేస్తుంది. ప్రత్యేక హోదా ఏపీ కి అతి ముఖ్యమైనది. 2014 లో ప్రత్యేక హోదా 10 ఏళ్లు ఇస్తామని మోడీ హామీ ఇచ్చారు. పోలవరం మొత్తం కేంద్రమే కడుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలు ఒక్కదానికి దిక్కులేదని ఏసీపీపీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. హోదా తో పాటు రాష్ట్రానికి పోలవరం అంతే ముఖ్యం. పోలవరం ఆంధ్ర జీవనాడి. రైతులకు ఊపిరి. ఇవ్వాల్టి వరకు ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. దీనికి భాధ్యత ఎవరు? పోలవరం వైఎస్సార్ కల. వైఎస్సార్ ముఖ్యమంత్రి అయ్యాక అన్ని అనుమతులు తీసుకు వచ్చి పనులు ప్రారంభించారని అన్నారు.2014 లో కాంగ్రెస్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను జాతీయ ప్రాజెక్టు గా గుర్తించింది. 2019 లో అధికారంలో వచ్చిన బాబు కేవలం 17 శాతం పనులు చేశారు. ప్రాజెక్ట్ అంచనా ను అమాంతం పెంచారు. 50 వేల కోట్లకు పెంచేశారు.జగన్ అధికారం లో వచ్చాకా పోలవరం పనులు 3 శాతం దాటలేదు. తండ్రి ఆశయాన్ని జగన్ ముందుకు తీసుకు వెళ్ళలేదని అన్నారు. ఇప్పుడు బీజేపీ పోలవరం పై గేమ్ ఆడుతుంది. చంద్రబాబు మళ్ళీ బీజేపీ తో పొత్తు పెట్టుకొని పోలవరం ప్రాజెక్ట్ కి ద్రోహం చేస్తున్నారు. చంద్రబాబు పగలు పడిన గోతిలో రాత్రి పడ్డారు. అందరు కలిసి పోలవరం ప్రాజెక్ట్ స్వరూపం మార్చేశారు. జగన్ ,బాబు ఇద్దరు బీజేపీ కి లొంగిపోయారు. ప్రాజెక్ట్ ఫుల్ స్టోరేజ్ కెపాసిటీ 45 నుంచి 41 మీటర్ల కు కుదించారు.

41 మీటర్ల ఎత్తులో మాత్రమే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. 41.15 ఎత్తులో నిర్మాణం అని కేంద్రం పోలవరం వెబ్ సైట్ లో పెడితే...ఎంపీలు నోరు మూసుకొని కూర్చున్నారు. ప్రాజెక్ట్ బ్యారేజ్ గా...లిఫ్ట్ ఇరిగేషన్ గా మిగిలి పోయే ప్రమాదం ఉంది. ఇది రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న కుట్ర. ఈ కుట్రలో భాగం బాబు,జగన్,పవన్. 41 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగితే 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందదు. 41 మీటర్ల ఎత్తులో కూడా ప్రయోజనాలు తగ్గవు అనేది కూటమి చెప్తున్నది అబద్ధం. ఫేజ్ 1 లో ఎన్ని ఎకరాలు... ఫేజ్ 2 లో ఎన్ని ఎకరాలు.. కూటమి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు.

## దేశాభివృద్ధిలో స్వయం సహాయక

# పొదుపు సంఘాల కీలక పాత్ర

### - మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ
### - చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు** దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., గురువారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్వయం సహాయక పొదుపు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు.., దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు పోషిస్తున్న కీలక పాత్ర..గత ఐదేండ్లతో పాటు ఈ సంవత్సరానికి సంబంధించిన వివరాలను కేంద్ర మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి తోహన్ సాహును అడిగి తెలుసుకునే ప్రయత్నం చేసారు. దీనికి సంబంధిత శాఖ సానుకూలంగా స్పందించడమే కాకుండా ..,తాను కోరిన అంశానికి సంబంధించి వివరాలను కూడా లిఖిత పూర్వకంగా అందజేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాకు వెల్లడించారు. స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలను అన్ని రకాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్కు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. మహిళలను మహరాణులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అన్ని రకాల రాణిస్తూ.. నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.., సమాజంలో తామేంటో రుజువు చేస్తున్న.. స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా భారత సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే ధ్యేయంతో పనిచేస్తోందన్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం సంస్కరణలు తీసుకొచ్చి చేయూతనిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానసపుత్రికగా కొనియాడబడుతున్న స్వయం సహాయక పొదుపు సంఘాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసిన విషయమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేసే దిశగా కేంద్రం ప్రభుత్వం ఈ బడ్జెట్లో కెటాయింపులు జరపడం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సితారామన్ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారాయన.

## ఊడిన పెచ్చులు .. భయంతో జనం పరుగులు..

**హైదరాబాద్** హైదరాబాద్ కు బ్రాండ్ గా ఉన్న చార్మినార్ వద్ద పెనుప్రమాదం తప్పింది. నగరంలో పడిన భారీ వర్షానికి భాగ్యలక్ష్మి ఆలయం వైపున చార్మినార్ నుంచి పెచ్చులు ఊడి పడ్డాయి. దీంతో పర్యాటకులు భయాందోళనకు గురై, పరుగులు తీశారు. గతంలో రిపేర్ చేసిన చార్మినార్ నుంచి పెచ్చులు ఊడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు. పెచ్చులు ఊడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. చార్మినార్ కు మరోమారు మరమ్మత్తులు చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ లో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. ఉరుములతో,మెరుపులతో భారీగా వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది హైదరాబాద్ లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి.

## తెల్ల రేషన్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చు

**హైదరాబాద్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, వర్గాల వారికి రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుంది.రాయితీలు, బ్యాంకు రుణాల ద్వారా సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. దీంతో ఈ పథకానికి భారీ దరఖాస్తులు వస్తున్నాయి. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 1వ తేదీ వరకు తొలుత ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే, ఈ గడువును ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించింది. ఈ పథకం కింద ఏప్రిల్ 3వ తేదీ వరకు 7లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సర్వర్ బిజీగా మారడంతో ధ్రువ పత్రాల జారీ చాలా నెమ్మదిగా కొనసాగుతుంది. ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తుదారులు ఇబ్బందులు తలెత్తుతున్న సందర్భంలో స్పందించిన ప్రభుత్వం.తెల్లరేషన్ కార్డుతో దరఖా స్తులు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. రాజీవ్ యువ వికాసం పథకంపై బీసీ కా ర్పొరేషన్ ఎండీ మల్లయ్య భట్టు మాట్లాడుతూ కీలక విషయాన్ని చెప్పారు. రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్నవారు ఈ పథకానికి అప్లికేషన్ కోసం ఇన్ కమ్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు.రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేని వారు మీ సేవా నుంచి తీసుకున్న ఇన్ కమ్ సర్టిఫికేట్ అప్లికేషన్ నెంబర్ ను అందించాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే 2016 తరువాత మీ సేవా కేంద్రాల ద్వారా జారీ అయిన కుల ధ్రువీకరణ పత్రం ఉంటే చాలని, కొత్త సర్టిఫికేట్ కోసం మళ్లీ అప్లయ్ చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొ న్నారు. అర్హులైన దరఖాస్తులను నింపి మండల మున్సిపల్ కార్యాలయాల్లో ఇవ్వాలని సూచించారు.

## 6 యేండ్లలోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి

**- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్** ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఉచిత వైద్య పరీక్షలతో పాటు మందులు అందజేసే ఈ క్యాంపును నూరు శాతం మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, సేవల గురించి శు క్రవారం సభలో తెలియజేస్తామని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఈ సభలో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. శుక్రవారం సభ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని అన్నారు.అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఒ శ్రీమతి పాల్గొన్నారు.

## రేయన్స్ బిల్ట్ కార్మికులకు
# వేతనాలు చెల్లించాలి

**నర్సంపేట** కమలాపురం రేయాన్స్ బిల్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు, తదితర బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు సంఘీభావంగా మిల్,హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు న్యూ అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నాచేసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య ఏ ఐ ఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం హాజరై మాట్లాడారు.1979 లో స్థాపించబడిన బిల్ట్ రేయన్స్ పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించిందని,బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసిందన్నారు.దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందని, ఈ రోజు కార్మికులు చెట్టుకొకరు పుట్టకొకరుగా చెల్లాచెదరైనారని అన్నారు.?

యాజమాన్యం పరిశ్రమ మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినప్పటికి,చివరకు లేబర్ కోర్టు ను కార్మికులు ఆశ్రయించగా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చిన లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడ్డారని విమర్శించాడు.ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బిల్ట్ పరిశ్రమను తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు పలికారని,అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇదే అదనుగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేతులు దులుపుకుందన్నారు.కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారని,మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రేయన్స్ బిల్ట్ పరిశ్రమ ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు.కార్మిక వర్గం కూడా తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులను కోరారు.1972 గ్రాటివిటీ చెల్లింపు చట్టం ప్రకారం 2014 నాటికి నమోదయి ఉన్న కార్మికులందరికీ గ్రాటివిటీ చెల్లింపులు జరపాలి, బిల్ట్ మూత అక్రమం, చట్టవిరుద్ధం కనుక ఎన్సీఎల్టీ తీర్పు ప్రకారం బిల్ట్ కంపెనీ నుండి 70 కోట్ల రూపాయలకు పైగా కార్మికులకు చెల్లించాలి,కంపెనీ ఆస్తులు రఘునాథపల్లి దగ్గర ఉన్న భూమి తో సహా అన్నింటిని కార్మికుల జీతభత్యాలు పరిహారాలను చెల్లించటానికి గాను బహిరంగ అమ్మకాలకు పెట్టాలి, హైకోర్టులో కార్మికులు వేసిన పిటిషన్ ఉపసంహరణ మోసపూరితమైనది.అక్రమమైనదని, చట్టవిరుద్ధమైనది. చెల్లదు కార్మిక శాఖ పిటిషన్ను రివైవ్ చేయాలి,కార్మికులతో సంబంధం లేకుండా చట్టవిరుద్ధంగా 12 మంది కార్మిక సంఘ జేఏసీ నాయకులు ఎవరెవరితోనో కుదుర్చుకున్న లావాదేవీలను బయటపెట్టాలి,తనకు సంబంధం లేని తన పరిధిలో లేని (మహబూబాబాద్ ఏసిఎల్ పరిధిలోని) బిల్ట్ కార్మికుల డిమాండ్లపై అక్రమ, అనామత్తు ఒప్పందం కుదిర్చిన జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీతను ఉద్యోగం నుండి తొలగించి క్రిమినల్ చట్ట ప్రకారం విచారణ జరిపించాలి,
ఈ కార్యక్రమంలో, కార్మిక సంఘం జిల్లా పట్టణ నాయకులు మంద మల్లయ్య, మేరుగు జనార్ధన్, బొల్లిన రమేష్, ఎద్దు రాములు, బాబు, రమేష్ ,గౌరయ్య ఐలయ్య సదనందం, నరసింగం ,మధు, నగేష్, చంద్రయ్య అర్జున్, సారయ్య, మహేష్,రవి,వెంకన్న,రణధీర్, రఘుపతి, కృష్ణ,యాకయ్య, శ్రీకాంత్,మురళి,ప్రశాంత్ జబ్రి,రాజు,యాదగిరి,జయకర్ పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఇరిగేషన్ ఏఈ

**సంగారెడ్డి జిల్లా** పటాన్ చెరు ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయం ముందు గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ రవి కిషోర్, అవినీతి నిరోధక శాఖకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. లక్షరూపాయలు స్వాధీనం చేసుకుని ఏఈ రవి కిశోర్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. పటాన్చెరు ఇరిగేషన్ డి ఈ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఏడి, డిఈ లను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

## వ్యక్తిని గుర్తించాలి.. పార్టీలు ముఖ్యం కాదు

**- మంత్రి దామోదర రాజనర్సింహ**

**మెదక్** మెదక్ జిల్లా నర్సాపూర్ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంత్రి పంపిణి చేసారు. మంత్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మన ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యం. 7 లక్షల మందికి లబ్ధి చేకూరేలా సన్న బియ్యం పంపిణి. సింగూర్ కాలువ కోసం ఐక్యం గా దీక్షలు చేశాం. వ్యక్తిని గుర్తించాలి.. పార్టీ లు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి 35 కిలోమీటర్ల దూరం లో ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 75 ట్రామా కేర్ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నాం. నర్సాపూర్ లో సీటి స్కాన్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. రాజకీయాల్లో ఉన్నప్పుడు గుణం ముఖ్యం. మన ప్రాంత అభివృద్ధి నాకు ముఖ్యమని అన్నారు. ఎమ్మెల్యే సునితా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఆరు నెలలుగా వెయిట్ చేస్తున్నాం. చెక్కుల పంపిణి కార్యక్రమం మాకు అప్పగిస్తే బాగుంటుంది. తులం, బంగారం హామీ ని నిలబెట్టుకోవాలి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని నర్సాపూర్ లో ఏర్పాటు చేయాలి. మసాయి పేట, గోమారం లో పీహెచ్ సి లను వెంటనే ప్రారంభం చేయాలి. కౌడిపల్లి లో ఆస్పత్రి ఏర్పాటు చేయాలి. కౌడిపల్లి లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి. నర్సాపూర్ – కొణ్యాలా– చౌటకూరు లింక్ రోడ్ పూర్తి చేయాలి. అధికారులు ఏకపక్షం గా వ్యవహరించడం సరికాదు. సన్న బియ్యం కార్యక్రమం ఎమ్మెల్యే హోదాలో నేను వెళ్తే ఆ కార్యక్రమం రద్దు చేశారని అన్నారు.

## వారాహి సిల్క్‌ను ప్రారంభించిన బాలయ్య

**హైదరాబాద్** తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వస్త్రాలను ఏర్పాటు చేయడం వాటిని కొనుగోలుదారులకు అందుబాటు ధరల్లో ఉంచడం అభినందనీయమని శాసనసభ్యుడు ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ ఏచూరి డాక్టర్ స్పందన ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వారాహి సిల్క్స్ ను బాలకృష్ణ ఈరోజు హీరోయిన్ మీనాక్షి చౌదరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఉగాది కవితను వినిపించారు ఉగాది పచ్చడిలాగే జీవితం కూడా షడ్రుచుల సమ్మేళనమని ఎలాంటి పరిస్థితులనైన ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. బాలకృష్ణను చూసేందుకు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. షోరూమ్ ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఇది మాకు రెండో షో రూమ్ అని గత ఏడాది ఏర్పాటు చేసిన షోరూమ్ కు మంచి స్పందన లభించింది అన్నారు హీరో బాలకృష్ణ తమ షోరూమ్ ప్రారంభానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రంగారెడ్డి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

**రంగారెడ్డి** తెలంగాణలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలక లం రేపింది. రంగారెడ్డి జిల్లా అబ్దు ల్లాపూర్మెట్ మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్లో వేలాది కోళ్లు మృత్యువాతపడ్డాయి. గత నాలుగు రోజుల కిందట కోళ్ల రక్త నమూనాలను సేకరించి, బర్డ్ ఫ్లూ అని నిర్ధారించారు అధికారులు. కోట్లలో ఆస్థి నష్టం వాటిల్లింది. దీంతో పౌల్ట్రీ ఫామ్ యజమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. చనిపోయిన కోళ్లను జేసీబీతో గుంత తీసి పూడ్చి పెట్టారు. కోడి గుడ్లు కూడా ఎవరికి అమ్మొద్దని అధికారుల ఆదేశాలు జారీ చేశారు.

## పిఠాపురం నియోజకవర్గంలో అభివృద్ధి పండుగ



**పిఠాపురం** పిఠాపురం నియోజకవర్గంలో కోలాహలంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారు. అయన చొరవతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా రూ. 28.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన గొల్లప్రోలు మండల నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలసి ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు హెడ్ వాటర్ వర్క్స్ లో రూ. 65.24 లక్షలతో మంచినీటి సరఫరా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. పంప్ హౌస్ లో మోటార్ల పని తీరుని పరిశీలించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ ని ప్రారంభించారు. క్యాంటిన్ లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు.

## ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి
# ఆత్మహత్య దురదృష్టకరం

**- బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుంది**

**- ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయి**

**అమరావతి** రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరం. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్ గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్ లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్ ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటుంది. ఇటువంటి ఘటనలు చోటు చేసుకొన్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతోపాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలి. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారు. కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని అన్నారు.

## రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి** మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణపై ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఓబీఎంఎంఎస్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వాలని, విక్రయించొద్దని లబ్ధిదారులకు దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ఎవరైనా దరఖాస్తులకు డబ్బులు తీసుకుంటే పోలీసు కేసు నమోదుతో పాటు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మొద్దని ఏదేని సలహాలు, సూచనలు కొరకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలను సంప్రదించాలని ఆయన తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు, ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఈ నెల 14వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం సమాచారం వివరాలు లబ్ధిదారులకు తెలిసేలా అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు చేయుటపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దరఖాస్తు చేసేందుకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని ఏదేని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి 4,479 దరఖాస్తులు వచ్చాయని, ప్రజలకు తెలిసేలా గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుకు జాతపరచాల్సిన ధృవీకరణ పత్రాల సమాచారంపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ పథకానికి ఎలాంటి ఆధార పత్రాలు అవసరమో వివరంగా తెలియ చేయాలని సూచించారు. పథకానికి అవసరమైన పత్రాలు జాప్యం చేయకుండా ఆయా శాఖల అధికారులు తక్షణమే జారీ చేయాలని, జాప్యం చేయొద్దని సూచించారు.అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. పథక సమాచారం ఇవ్వాలని, అవసరమైన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల, మున్సిపల్ స్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి, బిసి మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు సునీత, శైలజ, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు
# కృషి చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి** ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు. గురువారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి వారానికి సంబంధించి బుధ, శనివారం డిమాండ్ అందజేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని ఈ మూడు నెలల్లో 80 రోజుల పని దినాలు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయాలని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేపించాలని సూచించారు. పనులు జరిగే ప్రదేశాల్లో తగు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకంచేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50 శాతం మహిళా సంఘాలకు కేటాయించాలని మహిళా సంఘాల జాబితా తయారు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎంపిక చేసిన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా మహిళలకు కమిషన్ వస్తుందని తద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆ కమిషన్ దోహదపడుతుందని తెలిపారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేయుటకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్ధాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, తక్షణమే పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. పింఛన్లు పొందుతున్న జాభితా డిఆర్డీఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద ఆర్థిక సహాయం అందచేయుటకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్ 2 వ తేదీ నుండి యూనిఫామ్స్ పంపిణీ చేయాల్సి ఉన్నందున మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడానికి స్వయం సహాయక మహిళా సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిన తదుపరి మహిళా సంఘాలకు ఇతర కుట్టు పనుల అవకాశాలు కల్పించాలని తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయ సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళ సంఘాల సభ్యులకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు ఈ నెల 11వ తేదీ వరకు అన్ని బిల్లులు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బిల్లులు చెల్లింపు కోసం కార్యాలయాలకు వస్తున్నారని సంవత్సరం నుంచి ఎందుకు పెండిగ్ ఉంచారని పిఆర్, గిరిజన ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం డివిజన్ లో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలని సూచించారు. మంజూరైన ఇండ్ల పనులు చేపట్టేందుకు తక్షణమే మార్కింగ్ చేయాలని ఆదేశించారు.

## గరం మసాలా మంచిదే!



ధనియాలు, మిరియాలు, శొంఠి, ఆవాలు, జీలకర్ర, పసుపు, బిర్యానీ ఆకులు.. వీటన్నిటితో కూడిన పోపు డబ్బా డాక్టరు చేతిలోని మందుల సంచి లాంటిది. ప్రతి దినుసుకూ ఔషధ విలువలు ఉన్నాయని చెబుతారు పరిశోధకులు. అన్నీ కలిస్తే.. ఆ శక్తి ఇనుమడిస్తుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. బ్లడ్ షుగర్ కూడా అదుపులోకి వస్తుంది. అంతేనా,మలబద్ధకం పరార్. నోటి దుర్వాసన దూరం అవుతుంది. చిగుళ్లు గట్టి పడతాయి. వృద్ధాప్య లక్షణాలు మందగిస్తాయనీ చెబుతున్నారు. కాకపోతే.. అతి సర్వత్ర వర్జయేత్ అనే సూత్రం ఇక్కడ కూడా వర్తిస్తుంది. సాధ్యమైనంత వరకూ తాజాగా నూరిన మసాలాలే ఉత్తమం.

## మెడలో మందిరం

దేవుడికి మెడలోనూ గుడి కడుతున్నారు డిజైనర్లు. ‘టెంపుల్ లాకెట్లు’ నగల డిజైన్లలో కొత్త ట్రెండ్ ఇప్పుడు. దేవుడి ప్రతిమ ఏదైనా.. దాని చుట్టూ ముచ్చటైన మందిరాన్ని పోలిన నిర్మాణం ఉండటం వీటి ప్రత్యేకత. శిల్ప కళకు దీటుగా నగిషీలు చెక్కుతున్నారు. అందమైన స్తంభాలు, ముచ్చటైన గోపురాలను ఆభరణాల్లో ఆవిష్కరిస్తున్నారు. లక్ష్మి, గణపతి, కృష్ణుడు, శివుడు, వేంకటేశ్వరుడు.. ఇలా రకరకాల దేవతా ప్రతిమలు



ఉంటున్నాయి ఇందులో. ముఖ్యంగా లక్ష్మీదేవికి సంబంధించి బోలెడు డిజైన్లు వస్తున్నాయి. మందిరం ఆకృతుల్లో అయితే లెక్కకు మిక్కిలి వెరైటీలు దొరుకుతున్నాయి. యాంటిక్ ఫినిష్‌తో చోకర్లు, హారాలు, నెక్లెస్‌లు.. ఇలా అన్నిటిలోనూ వస్తున్నాయి. పచ్చలు, కెంపులు, వజ్రాలు, ముత్యాలు పొదిగినవే కాదు.. నగకు ప్రత్యేక లుక్ తీసుకు వచ్చేలా బీడ్స్ తరహాలోనూ టెంపుల్ లాకెట్లు రూపొందుతున్నాయి. కొన్ని మందిరాలు త్రీడీ తరహాలో ఉంటే, కొన్ని అచ్చమైన మండపంలా చదరంగా ఉంటున్నాయి.

## క్రిస్పీ పొటాటో స్నాక్స్‌తో అతిధులను ఆకట్టుకోండి..!



న్యూఢిల్లీ : వారం రోజుల పాటు అటు ఆఫీసు పని ఒత్తిళ్లు, ఇటు ఇంటి పనులు చక్కబెట్టే అతివల అలసట (%ఔవవనివఅం వాఋఎం%) మాటలతో తీరేది కాదు. వీక్‌డేస్‌లో అవిశ్రాంతంగా పనిచేసే మగువలు, మగానుబావులు వారాంతంలో ఆత్మీయులతో గడపడంతో పాటు ఇష్టమైన ఫుడ్ ఎంజాయ్ చేస్తూ కాస్త సేదతీరాలనుకుంటారు.వీకెండ్‌లో ఫ్రెండ్స్, బంధువులు, అతిధులు తలుపు తడుతుంటారు. వారితో కబుర్లతో సమయం తెలియకపోయినా అతిధుల కోసం ఇష్టమైన వంటకాలు ప్రిపేర్ చేయడంలోనూ చాలా మంది ఆనందం వెతుక్కుంటారు. ఆత్మీయులతో పాటు కుటుంబసభ్యులు ఇష్టమైన డిష్‌లతో రుచిని ఆస్వాదిస్తూనే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని కోరుకుంటారు. ఇక ఏ పార్టీలో అయినా స్నాక్స్ హైలైట్ అవుతుంటాయి. అందునా పొటాటోలతో చేసే స్నాక్స్ అంటే చిన్నా పెద్దా ఇష్టంగా ఆరగిస్తుంటారు. పొటాటోలతో ఎన్నో రకాల స్నాక్స్ చేసుకోవచ్చు. ఈ వీకెండ్ అలాంటి స్నాక్స్‌తో మీ అతిధులను ఆకట్టుకోండి. చికెన్ లాలిపాప్ తరహాలో శాకాహార రుచులను మేళవిస్తూ ఆలూ లాలిపాప్‌తో అతిధులను మెస్మరైజ్ చేయవచ్చు.

ఆలూతో బోలెడన్ని వెరైటీ స్నాక్స్ చేసుకోవచ్చు. అటు అతిధులు, ఇటు మీ పిల్లలూ మీరూ వీకెండ్‌ను క్రేజీ స్నాక్స్‌తో ఎంజాయ్ చేయవచ్చు. ఏడు రకాల రుచులతో అలరించే ఆలూ వెరైటీ స్నాక్స్ ఇవే..

## ఇండియా మొత్తానికి ఫేమస్ అయిన అస్సాంలోకి తేయాకు తోటలు ఎలా వచ్చాయి?

భారతదేశ పటాన్ని జాగ్రత్తగా గమనిస్తే.. ఈశాన్య రాష్ట్రాల్లో మెలితిరిగిన ‘%ు%’ ఆకారంలో ఓ రాష్ట్రం కనిపిస్తుంది. అదే అస్సాం. ఈ రాష్ట్ర నైసర్గిక స్వరూపం వెనుక ఎవరున్నారో తెలియదు కానీ, అస్సాం ఆవిర్భావానికి శతాబ్దం ముందు నుంచే ఈ ప్రాంతం ‘టీ’కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది! పురాణాల్లో అస్సాంను ‘ప్రాక్ జ్యోతిషపురం’గా ప్రస్తావించినట్లు కనిపిస్తుంది. ఆ సంగతి అటుంచితే, అస్సాంలో తేయాకు మొక్కలు దాదాపు రెండు శతాబ్దాల కిందట వేళ్లూనుకున్నాయి. ఇక్కడి ప్రకృతి, వాతావరణం, గిరులు తేయాకు పంటకు అనుకూలమని 1823లో రాబర్ట్ బ్రూస్ అనే ఆంగ్లేయుడు భావించాడు. అక్కడక్కడా కొన్ని తేయాకు మొక్కలనూ ఆయన గుర్తించాడట. ఇంకేముంది, ఈ శుభవార్త సహచరుల చెవిలో వేశాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ పెద్దలంతా అస్సాంలో తేయాకు పండించాలని నిర్ణయించారు. అలా 1839లో ‘అస్సాం టీ కంపెనీ’ ప్రారంభమైంది. అక్కడి కొండలు, కోనలు తేయాకు తోటలకు ఆలవాలం అయ్యాయి. దాదాపు 184 ఏండ్లుగా అస్సాంలో తేయాకు సాగు విస్తీర్ణం ఏటికేడూ పెరుగుతూనే వస్తున్నది. ప్రస్తుతం సుమారు 3.04 లక్షల హెక్టార్లలో తేయాకు పండిస్తున్నారు. అస్సాం జనాభాలో సుమారు ఐదోవంతు తేయాకు తోటల మీద ఆధారపడి జీవనం సాగిస్తుండటం విశేషం. ఏటా ఈ రాష్ట్రం నుంచి సుమారు 70 కోట్ల కిలోల తేయాకు ఉత్పత్తి అవుతున్నది. మనదేశం మొత్తం ఉత్పత్తిలో సుమారు 50 శాతం వాటా అస్సాందే కావడం విశేషం. ఇక్కడి నేల స్వభావం, వాతావరణం అస్సాం టీని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## పెళ్లిళ్లు అయినా.. వ్రతాలైనా

## శ్రావణ మాసంలో వెండి ఉంటేనే కిక్కు!




పూజలూ పునస్కారాలు, నోములూ వ్రతాలు, పెండ్లిళ్లూ పేరంటాలు%ూ% శుభకార్యం ఏం పెట్టుకోవాలన్నా శ్రావణానికే ఓటేస్తారు మనవాళ్లు. పసుపు దంపు చప్పుళ్లూ, వాయనాల ముచ్చట్లూ ఈ నెలలోనే వినిపిస్తాయి. ఆయా వేడుకలకు మరింత ఘనంగా మలిచే ఉద్దేశంతో అక్కడ వాడే రోలూ రోకళ్ల నుంచి వాయనాల బుట్టల దాకా వెండితో తయారు చేస్తున్నారు డిజైనర్లు.

పెండ్లి ముచ్చట మొదలయ్యేది పసుపు దంచడంతోనే. హల్దీ ఫంక్షన్‌గా పిలుస్తూ ఇప్పుడు దాన్ని ప్రత్యేకంగా జరుపుతున్నారు. ఈ వేడుకకు మరింత శోభను తెచ్చేలా రోలు, రోకళ్లతోపాటు విసురురాయినీ రజతంతో తీర్చిదిద్దుతున్నారు. పూర్తి వెండి రోళ్లతోపాటు, చెక్కవాటికి వెండి రేకులతో డిజైన్ చేసినవీ ఉంటున్నాయి ఇందులో. స్తోమతను, అవసరాన్ని బట్టి చేయించుకునేలా అరచేతిలో పట్టేంతవాటి నుంచి నిజమైన వస్తువులంత పెద్దవాటి వరకూ రూపొందుతున్నాయి.

**నోముల కోసం..** శ్రావణ మాసం చేసే మంగళగౌరీ నోము, వరలక్ష్మీ వ్రతాలు లాంటివాటిలో తాటాకు బుట్టలో వాయనం పెట్టి ఇచ్చే ఆచారమూ కొన్నిచోట్ల ఉంది. ఇప్పుడు తాటాకు స్థానంలో డిజైనర్లు వెండితోనూ బుట్టల్ని అల్లుతున్నారు. అంతేకాదు, చేట వాయనాల కోసం వెండి చేటలనూ తయారు చేస్తున్నారు. అందులోనూ వెదురు అల్లికను పోలి తయారయ్యేవి కొన్నయితే, చేట లోపల లక్ష్మీదేవి, ఏనుగులు



ఉండేవీ, పూలూ తీగల్లాంటి డిజైన్లు ఉన్నవీ మరికొన్ని రకాలు. చేట వాయనంలో పెట్టి ఇచ్చే తాంబూలాలూ, దువ్వెనల్లాంటివీ రజతంతోనే తీరుస్తున్నారు. చేటలను కూడా మన ఇష్టాన్నిబట్టి చిన్నాపెద్దా సైజుల్లో కొనుక్కోవచ్చు.

ఇక, వ్రతాల సందర్భంలో పెట్టుకునే కలశాన్ని కూడా అచ్చంగా వెండితోనే చేస్తున్నారు. ఇంతకుమునుపు ఇందుకోసం అష్టలక్ష్మి చెంబులను వాడేవాళ్లం. ఈ నమూనాలోనూ కొబ్బరికాయ, పూలు, మామిడాకులు కూడా వెండితోనే చేసినవి పూర్ణకలశం రూపంలో దొరుకుతున్నాయి. వీటిలోనూ రాళ్లు, ఎనామిల్ ఉన్నవీ చూడచక్కగా గొలుసులు వేలాడేవీ వస్తున్నాయి. అంతేకాదు, అందమైన డిజైన్లు తీర్చి వాటిమీద బంగారు పోత పోసినవీ ఉంటున్నాయి. ఆయా పేర్లతో వెతికితే వీటిని చేసిపెట్టే ఆన్‌లైన్ జువెలరీ సంస్థలు కనిపిస్తాయి. కాదంటే వెండి, బంగారు షాపుల్లోనూ లభ్యమవుతున్నాయి. మీ అవసరాన్ని బట్టి నచ్చిన వస్తువులకు రజత పతకాన్ని అలంకరించండి మరి!

## ఈ కాంబినేషన్ వద్దు!



ముద్దపప్పు వాయలో పచ్చిపులుసు చిలకరించుకుంటే రెండు ముద్దలు ఎక్కువ లాగించేస్తాం! మటన్ బిర్యానీకి చికెన్ 65తో దోస్తీ కుదురుతుంది. అలాగని ప్రతి రుచినీ మరింత ఆస్వాదించడానికి సరైన జోడీ ఉంటుందనుకుంటే పొరపాటు. కొన్ని కాంబినేషన్‌లు మన టాలీవుడ్ సినిమాల్లా ఊహించనంతగా బెడిసికొడతాయి. ఈ తరహా జంట పదార్థాలను ఆయుర్వేదం విరుద్ధ ఆహారంగా పేర్కొంటున్నది. మధ్యాహ్న భోజనంలో తిన్న పదార్థాలను బట్టి సాయంత్రం ఏం తినకూడదో కూడా సూచించింది. ఉదాహరణకు లంచ్‌లో వేడివేడి కిచిడీ లాగించేశారే అనుకోండి.. ఆ సాయంత్రం పాలు తాగొద్దని ఆహార నిపుణుల మాట. రకరకాల కూరగాయలతో వండిన కిచిడీ అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. అది పూర్తిస్థాయిలో జీర్ణం కాకముందే చిక్కటి పాలు గుటకేస్తే.. జీవక్రియ మరింత మందగిస్తుందన్నమాట! గుడ్లు, చేపలతో కూడిన వంటకాలు తిన్నప్పుడు బీన్స్‌కు దూరంగా ఉండమని సూచించారు. అంతేకాదు, ఈ వెరైటీలు ఆస్వాదించినప్పుడు గడ్డపెరుగు వేసుకోకపోవడమే మంచిదట. అంతగా కావాలనుకుంటే మజ్జిగతో చివరి వాయ ముగించొచ్చు.

గుడ్ల వంటకాల్లో చీజ్ లేకుండా జాగ్రత్తపడాలి. కొవ్వు పదార్థాలను, ప్రొటీన్ ఆహారాన్ని కలగలిపి చేసే వంటకాల వల్ల జీర్ణశక్తి మందగిస్తుంది. జిహ్వ చాపల్యం కొద్దీ ఇలాంటి వెరైటీలు తరచూ తింటూపోతే అనారోగ్య సమస్యలూ తలెత్తవచ్చు. అందుకే, ఒక్కో పదార్థానికీ నిర్దిష్టమైన జోడీ ఉంటుందని గ్రహించి, రుచిగా వండుకొని తినేయండి.

## బాధలో ఉన్న మగాళ్ల కోసమే ఈ గ్రూప్..

### - ఇక్కడ మీ కష్టాలు చెప్పుకుని ఎంతసేపైనా ఏడవచ్చు



ఏడుపు తన్నుకొస్తుంది. ఏడ్వలేరు. మగవాళ్లు ఏడిస్తే.. సమాజం నవ్వుతుంది మరి. బాధ కలుగుతుంది. ఎవరితోనూ పంచుకోలేరు. పంచుకుంటే.. నలుగురిలో చులకన అయిపోతారు పాపం. ఎంతకాలం ఉద్వేగాల్ని దాచుకోవాలి? దాచుకున్నకొద్దీ గుండె బరువెక్కుతుంది. మెదడు వేడెక్కిపోతుంది. మానసిక సమస్యలకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, గుండె సమస్యలు వచ్చినా రావచ్చు. పురుషుల్లో గూడుకట్టుకున్న భావోద్వేగాల భారాన్ని దింపేసి, సాంత్వన చేకూర్చడానికి ఆవిర్భవించిందే.. బిరాదరి. ఇది పురుషులకే ప్రత్యేకమైన సమూహం. సభ్యులు జూమ్ కాల్స్ ద్వారా భావోద్వేగాలను పంచుకుంటారు. ప్రస్తుతం బెంగళూరులోనే సేవలు లభ్యం. తమిళనాడుకు చెందిన సంగీత ఉపాధ్యాయుడు శివేన్ ప్రేమ్, బెంగళూరు నివాసి కల్పేశ్ మోరే.. ఇద్దరి సంకల్పానికి ప్రతి రూపమే బిరాదరి. ఇది పురుషుల కోసం ఏర్పాటు చేసిన వేదిక. ఇప్పటికే మహిళల కోసం జనాన్, గుల్‌నార్ తదితర సంస్థలు పనిచేస్తున్నాయి. పాపం మగాళ్లకే ఒక్క వేదికా లేదు. ఆ లోటు తీర్చడానికే శివేన్, కల్పేశ్ దీన్ని స్థాపించారు. ఇక్కడ పురుషులకే సభ్యత్వం. బిరాదరి మెంబర్స్ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ఆన్‌లైన్‌లో సమావేశం అవుతారు. కొంతసేపు ధ్యానం చేస్తారు. ఆ తర్వాత తమ సమస్యలు పంచుకుంటారు. భావోద్వేగాలను స్వేచ్ఛగా వెల్లడిస్తారు. వినేవారూ శ్రద్ధగా వింటారు. ఎలాంటి తీర్పులూ ఇవ్వరు. ఏవైనా స్పందనలు ఉన్నా.. వాటిని చాట్ బాక్స్‌లో పంచుకోవాలి. పద్యం, పాట, ఏదో ఓ కళా ప్రదర్శనతో నాటి సమావేశాన్ని ముగిస్తారు.‘ఒక్క సైకియాట్రిస్ట్‌తో తప్ప ఇప్పటివరకు నేను ఎవరితోనూ నా భావాలను పంచుకోలేదు. కానీ, బిరాదరి సమావేశాల్లో మాత్రం మనసు విప్పగలుగుతున్నా. నేను చేసిన తప్పులను చెప్పుకొంటున్నా. ఇతరులు చెప్పిందీ సావధానంగా వింటున్నా’ అంటూ తన అనుభవాల్ని వ్యక్తంచేస్తున్నాడు సమీర్ మిశ్రా అనే సభ్యుడు. తను ముంబైలో ఐటీ ఉద్యోగి. ఏడాదిగా బిరాదరితో ప్రయాణం సాగిస్తున్నాడు. కరోనా కాలంలో బిరాదరి జూమ్ కాల్స్‌లో భాగమయ్యే సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండేది. ఆ తర్వాత కొంత తగ్గిపోయింది. ఇందులోని సభ్యులంతా 21 45 ఏండ్ల వారే.మోరే, ప్రేమ్ చిన్నప్పటినుంచీ తల్లి సమక్షంలోనే ఎక్కువగా గడిపారు. ఏ సమస్య వచ్చినా అమ్మతోనే పంచుకున్నారు. వయసు పెరిగేకొద్దీ పెద్దరికం వచ్చింది. మగవాడు అనే ముద్ర పడింది. తల్లికి, చెల్లికి చెప్పుకొనే పరిస్థితి లేకపోయింది. స్నేహితులతో షేర్ చేసుకోడానికి కూడా నామోషే. దీంతో ఉద్వేగాలన్నీ పోగైపోతున్న భావన కలిగింది. అప్పుడే ఓ వేదిక అవసరం తెలిసొచ్చింది. ‘సాధారణంగా పురుషులు తాగడానికో, గాసిప్స్ మాట్లాడుకోడానికో కలుసుకుంటారు. ఈ సమావేశాల్లో కూడా తొలినాళ్లలో కొందరు సభ్యులు చేతిలో గ్లాసుతో స్క్రీన్ మీద ప్రత్యక్షమయ్యేవారు. ఆ తర్వాత, మద్యనిషేధం విధించారు.‘నేను ఓ అమ్మాయిని మనసారా ప్రేమించాను. కానీ తను మాత్రం నిట్టనిలువునా ముంచేసి పోయింది’ అంటూ ఓ దేవదాసు తన గోడు వెళ్లగక్కుకుంటాడు.మగజాతిని అంతం చేయడానికే పుట్టినట్టు కనిపిస్తుంది’ అంటూ ఓ ట్రైనీ మేనేజర్ కన్నీళ్లు పెట్టుకుంటాడు.‘ఏమని చెప్పమంటారు బ్రో. మా ఆవిడ నన్ను రోజూ చితకబాదేస్తుంది. అత్తింటివాళ్లకు చెబుదామంటే ఆత్మాభిమానం అడ్డొస్తుంది’ అంటాడో సంసారి.భావోద్వేగాలను అణచుకోవడం, వెలివేతకు గురికావడం, ఒంటరితనం, అనుబంధాల సమస్యలు, వృత్తికి సంబంధించిన ఒత్తిళ్లు.. ఇలా బిరాదరి సమావేశాల్లో అనేకం చర్చకు వస్తాయి. ఇది భావోద్వేగాలు పంచుకుని ఓదార్పు పొందే వేదిక మాత్రమే. ఇక్కడ ఎలాంటి చికిత్సా అందించరు. సమావేశాల్లో పాల్గొనేవాళ్లు బిరాదరి నిర్వాహకులకు ఒక సెషన్‌కు రూ. 200 నుంచి రూ. 700 మధ్య చెల్లించాల్సి ఉంటుంది. అయితే రుసుము తప్పనిసరి కాదు. ఇష్టం ఉంటేనే!

# వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుధీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబంధనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు.సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది.

వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. అలాగే, ఈ బిల్లు కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు

# ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి** ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడిఓలను ఆదేశించారు.గురువారం ఉపాధిహామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, డిఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ మండల ప్రత్యేక అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి వారానికి సంబంధించి బుధ, శనివారం డిమాండ్ అందజేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని ఈ మూడు నెలల్లో 80 రోజుల పని దినాలు పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలి రేటు 300 నుండి 307 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు వేజ్ రేట్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలాకార్యాచరణ తయారు చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పనులు పర్యవేక్షణ చేయాలని, కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి ఉదయం 6 నుండి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల 6 గంటల వరకు చేపించాలని సూచించారు. పనులు జరిగే ప్రదేశాల్లో తగు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహదేవపూర్, మహా ముత్తారం, పలిమెల మండలాల్లో 5 వేల మంది రైతుల భూముల్లో వెదురు పెంపకంచేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ వరకు రైతులను ఎంపిక చేయాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 50 శాతం మహిళా సంఘాలకు కేటాయించాలని మహిళా సంఘాల జాబితా తయారు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎంపిక చేసిన సంఘాలకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా మహిళలకు కమిషన్ వస్తుందని తద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆ కమిషన్ దోహదపడుతుందని తెలిపారు. చేయూత (వృద్ధాప్య పింఛను) పొందుతున్న వ్యక్తి భర్త లేదా భార్య మరణిస్తే వారిలో జీవించి ఉన్న ఒకరికి పింఛను మంజూరు చేయుటకు మున్సిపల్, మండల స్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. తప్పుడు మార్కింగ్ చేయొద్దని వాళ్లకు వచ్చేటువంటి చేయూత వృద్ధాప్య పింఛన్ల ఎంతో ఆసరా అవుతుందని, తక్షణమే పింఛన్లు మంజూరుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. పింఛన్లు పొందుతున్న జాభితా డిఆర్డీఓ కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద ఆర్థిక సహాయం అందచేయుటకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్లు పొందిన దివ్యాంగులు సదరం నుండి యుడిఐకి మార్చుటకు దివ్యాంగులకు అవగాహన కల్పించి యుడిఐకి మారే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జూన్ 2 వ తేదీ నుండి యూనిఫామ్స్ పంపిణీ చేయాల్సి ఉన్నందున మండల స్థాయిలో యూనిఫామ్స్ కుట్టడానికి స్వయం సహాయక మహిళా సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిన తదుపరి మహిళా సంఘాలకు ఇతర కుట్టు పనుల అవకాశాలు కల్పించాలని తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలో మహిళా స్వయం సహాయ సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు భూమి కేటాయింపు చేయాలని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళ సంఘాల సభ్యులకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల గురించి ప్రస్తావిస్తూ జిల్లాలో 267 పాఠశాలల్లో 4 అంశాలలో 940 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 381 పనులు పూర్తయ్యాయని 559 పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పూర్తయిన పనులకు బిల్లులు చెల్లింపు చేసేందుకు ఈ నెల 11వ తేదీ వరకు అన్ని బిల్లులు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బిల్లులు చెల్లింపు కోసం కార్యాలయాలకు వస్తున్నారని సంవత్సరం నుంచి ఎందుకు పెండిగ్ ఉంచారని పిఆర్, గిరిజన ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం డివిజన్ లో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక అందజేయాలని సూచించారు.

మంజూరైన ఇండ్ల పనులు చేపట్టేందుకు తక్షణమే మార్కింగ్ చేయాలని ఆదేశించారు. మండల వారీగా మంజూరైన ఇండ్ల ప్రగతి వివరాలను ఎంపీడీఓలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు అమలును వేగవంతం చేయాలని నిర్లక్ష్యం వహించొద్దని ఆయన సూచించారు. నూతన రేషన్ కార్డులు జారీ కొరకు మీ సేవా, ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జత చేసేందుకు వచ్చిన దరఖాస్తులను సైతం విచారణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డిఓ నరేష్, పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ, విద్యాశాఖ అధికారి రాజేందర్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఆర్డిఓ రవి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్‌కి జాతీయ ప్రాముఖ్యత హోదా ఇవ్వండి

**– బిపార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్**

రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా పరిగణించాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు మంజూరు చేస్తుందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాల అభివృద్ధికి, నూతన పరిశోధన ప్రయోగశాలలు, వైద్య పరికరాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని అన్నారు. ఇందుకోసం గతంలో పలు మార్లు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిని కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ గా గుర్తింపు పొందడానికి అవసరమైన అర్హత ప్రమాణాలు, గత ఐదు సంవత్సరాలలో ఇలా గుర్తింపు పొందిన ఆరోగ్య సంస్థల జాబితా వివరాలు తెలుపవలసినదిగా కోరారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి గుర్తింపు కోసం ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలు అందాయా, అలా అందినట్లయితే హోదాను మంజూరు చేయడానికి పరిగణలోకి తీసుకొందా, గుర్తింపును మంజూరు చేయకపోవడానికి గల కారణాలు తెలుపగలరు అని ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాదనం ఇచ్చారు. రాజ్యాంగ నిబందనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా లేదా పాక్షికంగా నిధులు సమకూర్చే విదంగా శాస్త్రీయ, సాంకేతిక విద్యాసంస్థలను పార్లమెంట్ చట్టం ద్వారా జాతీయ ప్రాముఖ్యత హోధా కలిగిన సంస్థగా ప్రకటించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ విదంగా ఎయిమ్స్, ఐఐటిలు, ఎన్ఐటిలు వంటి మొదలగు సంస్థలు "జాతీయ ప్రాముఖ్యత గల విద్యా సంస్థలు" గా పార్లమెంట్ చట్టం ద్వారా అధికారికంగా గుర్తింపు పొందతాయని తెలిపారు. తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ జాతీయ ప్రాముఖ్యత హోదా గుర్తింపు కోసం ప్రతిపాదనలు అందాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపామని తెలియజేశారు. కానీ స్విమ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన సంస్థ అని, ఈ హోదా కోసం పార్లమెంటులో చట్టం చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. వరుసగా 2020, 21, 24 సంవత్సరాలలో తమిళనాడు, బీహార్, హర్యానా రాష్ట్రాలలోని మధురై, దర్భంగా, రేవారి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లకు ఈ హోదా కల్పించబడిందని తెలియజేశారు.

## శ్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి..

**– కమిషనర్ ఎన్.మౌర్య**

శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం బాలాజి కాలని లోని శ్మశాన వాటికను, బాలాజి కాలని, ఎల్.ఐ.సి.రోడ్డు, సంస్కృత విద్యాపీఠం, రిజర్వాయర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేష్, నరసింహ ఆచారి, హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని శ్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రిజర్వాయర్ కాలనిలో వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని పిర్యాదులు వస్తున్నాయి పరిష్కరించాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్

### తాతయ్యగుంట గంగజాతర

## ఏర్పాట్లు చక్కగా చేద్దాం

**తిరుపతి** తాతయ్యగుంట గంగజాతరలో భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పించాల్సిన వసతులను చక్కగా చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగజాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు అందించాలని, ఆలయ ప్రదేశాల్లో పడ్డ చెత్త ఎప్పటికప్పుడు తొలగించి, బ్లీచింగ్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయనివ్వకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని మార్గాల్లో వీధి దీపాలు వెలిగేలా చూసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయం చేసుకుని ప్రథమచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఫైర్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాట్లు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డిసిపి మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు బాలాజి, మూర్తి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డ.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ చర్చకు పరిటాల రవికేసు

**హైదరాబాద్ :** పరిటాల రవి హత్య కేసు మరోసారి చర్చనీయాంశమవుతుంది. ఈ కేసులో వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పాత్ర ఉందని మాజీ మంత్రి పరిటల సునీత ఆరోపించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 45 మంది టిడిపి నేతలను హత్య చేశారని అన్నారు. హత్య రాజకీయాలకు పెట్టింది పేరు జగన్ పార్టీ అని విమర్శించారు. అనంతపురం ఎమ్మెల్యే పరిటాల సునీత మీడియా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు. పాపంపేటలో 106 సర్వే నెంబర్‌లో 63 సెంట్లలో సుప్రీంకోర్టు ఆర్డర్‌తో ఇంటిని తొలగించారని పరిటాల సునీత తెలిపారు. తమ వాళ్ళు కూల్చివేతను అడ్డుకునే ప్రయత్నం చేశారని వివరించారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాత్రం దీన్ని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కూల్చివేతను తోపు బ్రదర్స్ ఎందుకు ఆపలేక పోతున్నారని ప్రశ్నించారు. తాము రూ.8 కోట్లు తీసుకున్నట్టు ఆరోపిస్తున్నారని తమకు చేయి చాచే దుస్థితి పట్టలేదన్నారు. ప్రతిదీ రాజకీయం చేయడం తోపు బ్రదర్స్‌కి అలవాటుగా మారిందన్నారు పరిటాల. టీవీ బాంబు గురుంచి మాట్లాడే వారు కారు బాంబు గుర్తుకు రాదా అని ప్రశ్నించారు. మీరు ముగ్గురు జైల్‌లో ఉండి వచ్చారు కదా అని గుర్తు చేశారు. శుక్రవారం జిల్లాకి వచ్చే జగన్ సూటుకేసు బాంబు గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. గతాన్ని ఈ ప్రాంతంలోని ప్రజలంతా మర్చిపోయారని తాము మాత్రం దారుణంగా నష్టపోయామన్నారు. కష్టపడి పిల్లల్ని చదివించి పెద్ద చేసుకున్నామన్నరు. ప్రశాంతంగా ఉన్న సమయంలో మళ్లీ ఫ్యాక్షన్‌కి ఆజ్యం పోసేలా తోపు బ్రదర్స్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తోపు వారి ఉచ్చులో గంగుల, కనుముక్కల కుటుంబాలు పడవని అన్నారు. అధికారంలో లేనప్పుడే కనుముక్కల, గంగుల కుటుంబాలు తోపు కుటుంబానికి గుర్తు వస్తాన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక లా... లేనప్పుపుడు మరోలా వ్యవహరిస్తున్నారని సునీతా మండిపడ్డారు. రెడ్డి సోదరులకి, పరిటాల కుటుంబానికి ముందు నుంచి ఎలాంటి వివాదం లేదన్నారు. వాళ్ళ రాజకీయాలకు వాడుకుంటున్నారని అన్నారు. వాళ్ళ రాజకీయ ఉచ్చులో ఎవరు పడవద్దని సూచించారు.

## పది నిమిషాల్లో మంటలు అదుపు

**అమరావతి** ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్ లో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని హోంమంత్రి అనిత పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పందించారు. ప్రమాదం జరిగిన 10 నిమిషాల్లోనే ఘటనా స్థలంలో మంటలను అదుపులోకి తెచ్చారు. జీఏడీ, సీఆర్డీఏ శాఖలు ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నాయి. ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనాస్థలాన్ని పరిశీలించి నివేదిక ఇస్తారు. నివేదికను బట్టి తగు చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.

## విద్యార్థినీలపై లైంగిన వేధింపులు చేసిన పెంచలయ్య పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి




**.బద్వేలు** బద్వేలు పట్టణంలోని ఏ వి ఆర్ పాఠశాల ఆరోతరగతి విద్యార్థినీల పై అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య పై కేసు నమోదు చేయాలని, అలాగే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని శుక్రవారం కడప నగరంలోని డిఇఓ ఆఫీసు నందు ఏవో మునీర్ ఖాన్ వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు రవి.దఈ సందర్భంగా వారు మాట్లాడుతూబద్వేలు లో వరుసగా విద్యార్థినులపై లైంగిక దాడులు జరుగుతున్న కనీసం యాజమాన్లు వారిపై చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం దారుణం. విద్యార్థులకు మంచి నైపుణ్యం, చదువు చెప్పాల్సినటువంటి వారే నేడు విద్యార్థినిలపై లైంగిక దాడులు చేయడం ఘోరమైన పరిస్థితి బద్వేలు లో కనపడతా ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగితే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి విద్యార్థులపై లైంగిక దాడి చేసిన పోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని. అలాగే ఏవిఆర్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని. వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కడప నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు దేవాలయ ధ్వజస్తంభం ముక్కలు





**బద్వేలు** ఒక్కసారిగా గా ఉరుములు,మెరు పులతో కూడిన వర్షము లో పిడుగులు పడటంతో దేవాలయం ధ్వజస్తంభం కూలిపోయింది.కడపజిల్లా బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలం కొండపేట గ్రామంలో రాములవారి దేవస్థానం ధ్వజస్తంభం పై పిడుగు పడింది.దీంతో ధ్వజస్తంభం ముక్క లు ముక్కలుగా విరిగిపోయింది. దీంతోప్రజలు భయాందోళనకు గురయ్యారు.

## కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు

- ఎదురవకుండా అన్ని సౌకర్యాలు అందించాలి
- వరిధాన్య కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు
- ఎదురవకుండా అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులను
- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు.



**కోహెడ** శుక్రవారం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల వరిధాన్య కోనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఐకెపి సెంటర్ లలోనే వరిధాన్యం కోనుగోలు అవసరమైన పాడి క్లీనర్లు, విద్యుత్ సౌకర్యం, గన్ని బ్యాగ్ లు టార్పాలిన్ కవర్లు మరియు సంచులు ధాన్యం తో నింపి కుట్టడానికి సూతిల్ దారాలు సెంటర్లో తప్పనిసరిగా ఉంచాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. తేమశాతం రాగానే వేగంగా లోడ్ చేసేవిధంగా చర్యలు, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా ఉంచేలా సెంటర్ ఇంచార్జి లు చూసుకోవాలని వీధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లకి వచ్చి ధాన్యాన్ని అమ్ముకునేలా ప్రతి ఒక్క అదికారి పనిచేయ్యాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సెంటర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరిగి, రూ.30 వేలకు కోట్లకు పైగా బిజినెస్ జరిగింది. 2024-25లో సగటున రోజుకు రూ.83.38కోట్ల విలువైన మద్యం తాగేశారు. అయితే ప్రభుత్వం లిక్కర్ ధర తగ్గించడంతో అమ్మకాలు పెరిగినా రాబడి పెద్దగా లేదు. దీంతో గతేడాదితో పోలిస్తే విక్రయాల్లో 9.1 శాతం పెరుగుదల కనిపించినా, విలువ 0.34 శాతం మాత్రమే పెరిగింది. అత్యధికంగా కర్నూలు, అత్యల్పంగా కడప జిల్లాలో అమ్మకాలు జరిగాయి.

# సుప్రీం చీవాట్లతో నష్టనివారణా చర్యల్లో సర్కార్

**హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే... మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఉదయం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పాట్‌కు వెళ్లి ఏం జరుగుతుందో తెలుసుకొని మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. మధ్యాహ్నం 3.30కల్లా పూర్తి వివరాలు అందజేయాలని సూచించింది. ఈ నివేదిక అందిన వెంటనే విచారణ ప్రారంభించింది సుప్రీంకోర్టు. ఇందులో సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చింది కోర్టు. అభ్యంతరాలు ఉన్నప్పుడు అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ ప్రశ్నలపై అఫిడవిట్ దాఖలు చేయాలని విచారణను 16కు వాయిదా వేసింది. ఇది చాలా సీరియస్ అంశంగా చెప్పిన సుప్రీంకోర్టు వచ్చే వాయిదా వరకు పనులు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా విచారణ సాగింది. ఇప్పటికే పనులు నిలిపివేయాలని ఆదేశించిన కోర్టుదాన్ని పొడిగించింది. విచారణ ఏడుకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.విద్యార్థుల సంబరాలు కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టులో వచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులంతా సంబరాలు చేసుకున్నారు. న్యాయస్థానాల కామెంట్స్‌తోనైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై బీఆర్ఎస్ కూడా హర్షం వ్యక్తం చేసింది. రేవంత్ రెడ్డి దూకుడుకు కళ్లెం పడిందని కేటీఆర్, హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. ఇది విద్యార్థుల విజయంగా అభివర్ణించారు. ఈ ఉద్యానికి మద్దతు ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు ఏఐ అడవులపై సోషల్ మీడియాలో సెటైర్లు అది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమి అని.. దానిని రియల్ ఎస్టేట్ సంస్థలకు అమ్మేస్తారా అని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తుంటే.. లేదు లేదు ఆ భూములు చదును చేసి అభివృద్ధి చేసి.. 50 వేల కోట్ల ఆదాయం వచ్చేలాగా చేస్తామని అధికార కాంగ్రెస్ చెబుతోంది. ఇప్పటికే ఈ వివాదం న్యాయస్థానాల దాకా వెళ్ళింది. గౌరవ తెలంగాణ హైకోర్టు ఇప్పటికే ఈ వివాదంపై తీర్పును రిజర్వ్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. హైకోర్టు రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో పడగొట్టిన చెట్లను పరిశీలించాలని.. తమకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఇక హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ప్రాంతంలో భూమి చదును చేసే పనులు ఆగిపోయాయి. ఈ భూములకు సంబంధించి భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ 400 ఎకరాల భూములను ఎవరు కొనుగోలు చేసినా.. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల నెటిజన్లు సోషల్ మీడియాలో విచిత్రమైన ప్రచారానికి దిగారు.కంచ గచ్చిబౌలి భూముల విషయంలో నానా యాగీ చేస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులకు కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో కౌంటర్ ఇస్తున్నారు. హైటెక్ సిటీ ప్రాంతంలో డైనోసార్లు, ఏనుగులు, జింకలు, సింహాలు ఉన్నట్టు.. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నాటిన మొక్కలు అవి అడవిగా మారినట్టు.. అందువల్లే హైటెక్ సిటీ ప్రాంతంలో అరుదైన జంతువులు జీవిస్తున్నట్టు.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఓ ఫోటోను రూపొందించారు. "కెసిఆర్ హయాంలో హైటెక్ సిటీలో అడవి ఏర్పడింది. ఆ అడవిలోనే జంతువులు మొత్తం జీవిస్తున్నాయి. 10 సంవత్సరాల కాలంలో విపరీతంగా మొక్కలు నాటారు కాబట్టి హైటెక్ సిటీ ప్రాంతం మొత్తం అడవిగా మారిపోయిందని" కాంగ్రెస్ నాయకులు సెటైర్లు వేస్తున్నారు. వాస్తవానికి సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చాలా యాక్టివ్ గా ఉంటారు. కానీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు కూడా బలం పెంచుకున్నారు. సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నాయకులకు దీటుగా బదులిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులకు ఈ విధంగా కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఆకస్మాత్తుగా ఇలాంటి ఆర్టిఫిషియల్ యుద్ధానికి దిగడంతో ఒక్కసారిగా భారత రాష్ట్ర సమితి నాయకులు డిఫెన్స్ లో పడ్డారు. అయితే వారు తదుపరి అడుగులు ఎలా వేస్తారో తెలియదు కాని.. ప్రస్తుతానికైతే కాంగ్రెస్ నాయకులు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇమేజ్ సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తోంది. కాంగ్రెస్ నాయకులు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇమేజ్ లో కారు ఫోటోను కూడా జత చేయడం విశేషం.

# మల్ రెడ్డి రాజీనామా ఆఫర్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం ను?ంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. గ్రేటర్ లో ఇంకెక్కడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. ఈ సమీకరణాలతో తనకు అవకాశం వస్తుందని మల్ రెడ్డి అనుకుంటున్నారు. అయితే మొత్తం భర్తీ చేసే సీట్లలో రెడ్డి సామాజికవర్గానికి ఒకటే ఇస్తారని భావిస్తున్నారు. ఇది .. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డికి ఇంకా.. ఒత్తిడి ఉంటే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇస్తారని భావిస్తున్నారు. ఇప్పటికి నల్లగొండ నుంచి ఇద్దరు రెడ్డి సామాజికవర్గ మంత్రులు ఉన్నారు. అందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కూడా ఒకరు.ఒకే జిల్లాకు మూడు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే .. అదీ కూడా సోదరులిద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని ఇతర రెడ్డి సామాజికవర్గం ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకే రాజీనామా చేస్తానని మల్ రెడ్డి రంగారెడ్డి అంటున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై 40,127ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 38 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. . కాంగ్రెస్ మద్దతుతో సీపీఎం అభ్యర్థి ఒక్కసారి గెలిచినప్పటికీ నేరుగా కాంగ్రెస్ నేతలు గెలుపొందలేదు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఏజీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన వరుస ఎన్నికల్లో సీపీఎం, తెలుగుదేశం, టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.అసాధ్యం అనుకున్న చోట భారీ విజాయన్ని సాధించి పెట్టానని అందుకే తనకు మంత్రి దవి ఇవ్వాలని మల్ రెడ్డి కోరుతున్నారు. మల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో కాంగ్రెస్ టికెట్‌కోసం ప్రయత్నించినప్పటికీ ఆయనను మహేశ్వరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారు. 2018లో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించగా.. టికెట్ రాకపోవటంతో 2018లో ఆయన బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2023లో విజయం ఆయన సొంతమైంది

## సురేఖ స్థానంలో విజయశాంతి

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది.

ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

# కరీంనగర్ మాస్టర్ ప్లాన్ రెడీ

**కరీంనగర్ :** కరీంనగర్ పట్టణంతో పాటు పరిసరాల్లో ఉన్న 62 గ్రామాల పరిధిలో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) రూపొందించిన మాస్టర్ ప్లాన్-2041ను అధికారులు సిద్ధం చేశారు.అమృత్ స్కీమ్ గైడెన్స్, అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్స్ ఫార్ములేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్(యూడీపీఎఫ్) మార్గదర్శ కాలను అనుసరించి ఈ మాస్టర్ ప్లాన్ ను అభివృద్ధి చేశారు. ఇందుకు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ కూడా మొదలుపెట్టారు. మాస్టర్ పై ఏమైనా అభ్యంతరాలుంటే 90 రోజుల్లో తెలియజేయవచ్చని ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లో సుడా చైర్మ న్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెల్లడించారు. దీనిపై స్థానికంగా పలువురు తమ అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారుప్రస్తుతం అమలులో ఉన్న సుడా మాస్టర్ ప్లాన్-2019ను అప్పటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్ ప్రకారం కొత్త సరిహద్దులు నిర్ణయించారు. దీని ప్రకారం సుడా పరిధి తూర్పున తాహెర్ కొండాపూర్, ఈశాన్య మూల నుంచి మొదలై చెర్లభూత్కూర్, ముగ్దుంపూర్ చేగుర్తి. లింగాపూర్, అన్నారం, ఈడులగట్టెపల్లి గ్రామ సరిహద్దుల వెంబడి చెంజర్ల సరిహద్దు వరకు ఉంటుంది.పడమర వైపు గునుకుల కొండాపూర్ సరిహద్దు నైరుతి మూల నుంచి మొదలై ఉత్తరం దిక్కువెళ్తూ జంగపల్లి, మాదాపూర్, కాశీంపేట, పారువెల్ల, కాజీపూర్, ఒద్యారం. నాగులమల్యాల, వెలిచాల, వెదిర, కిష్టాపూర్ సరిహద్దు వెంబడి వాయువ్య మూల వరకు మాస్టర్ బౌండరీగా నిర్ధారించారు.దక్షిణాన చెంజర్ల సరిహద్దు ఆగ్నేయ మూల నుంచి మొదలై పడమర వైపునకు వెళ్తూ మన్నెంపల్లి, నుస్తులాపూర్, కొత్తప ల్లి (పీఎన్), రేణికుంట, గునుకుల కొండాపూర్, సరిహద్దు నైరుతి మూల వరకు హద్దులుగా నిర్ణ యించారు. ఉత్తరాన కిష్టాపూర్ సరిహద్దు, దేశరాజ్ పల్లి, కోనేరుపల్లి, రుక్మాపూర్, కొలిమికుంట చాకుంట, చామనపల్లి తాహేర్ కొండాపూర్ ఈశాన్యం మూల వరకు సరిహద్దుగా ఉంది.వాణిజ్యం, మిశ్రమ, పరిశ్రమల జోన్లు కరీంనగర్లోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న ప్రాంతాన్ని వాణిజ్య అవసరాలకే వినియోగిస్తున్నప్పటికీ అవి రెసిడెన్షియల్ జోన్ పరిధిలో ఉన్నాయి.

అందుకే నగరంలోని ప్రధాన రహదారులను వాణిజ్య జోన్ల పరిధిలోకి తీసుకొచ్చారు. నివాసప్రాం తాలు, వాణిజ్య కేంద్రాలు కలిసి ఉన్న ఏరియాలను మిశ్రమజోన్లుగా ప్రతిపాదించారు. కరీంనగర్ భవిష్యత్ ఆర్థిక అభివృద్ధి కోసం స్పెషల్ ఇండ స్ట్రీయల్ జోన్లను మాస్టర్ ప్లాన్ లో ప్రతిపాదించారు. 2.289 హెక్టార్లలో ఇండస్ట్రీయల్ జోన్ గా నిర్ధారించారు. ఈ జోన్ పరిధిలోకి ఆసిఫ్ నగర్, ఒద్యారం, నాగులమల్యాల (కొంతభాగం), చెంజర్ల(కొంత భాగం), ఎలగందల్(కొంత భాగం), బద్ధిపల్లి(కొంత భాగం) రానున్నాయి.కరీంనగర్ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించామని సుడా చైర్మెన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. సుమారు 30ఏళ్ల క్రితం నాటి మాస్టర్ ప్లాన్ అమలవుతోందని నగరం చాలా విస్తరించిన నేపథ్యంలో రాబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు.నగరం ఇంకా చాలా విస్తరించే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పాత సుడా పరిధి యూనిట్ గా కొత్త మాస్టర్ ప్లాన్ సిద్ధమయ్యిందని చెప్పారు. దీంతో ఒక ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి జరుగుతుందని, ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ జోన్, రెసిడెన్షియల్ జోన్, సెమీ కమర్షియల్, సెమీ రెసిన్షియల్ గా గుర్తించి వాటిని మాస్టర్ ప్లాన్లో పొందుపరిచామని తెలిపారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, వరంగల్ తరహాలో కరీంనగర్ కు రింగు రోడ్డును ప్రతిపాదించారు. ఇది సుమారు 20 గ్రామాల సరిహద్దుల మీదుగా పోనుంది. 200 ఫీట్ల వెడల్పుతో 138 కిలో మీటర్ల పొడవైన ఔటర్ రింగ్ రోడ్ ను నిర్మిస్తారు. కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిని కలుపుతూ ఓఆర్ఆర్ లో ఒక భాగం గనుకుల కొండాపూర్, జంగపల్లి, మాదాపూర్, ఖాసింపేట, పారువెల్ల, ఒద్యారం, నాగుల మల్యాల, కొక్కెరకుంట, వెలిచాల శివారు మీదుగా వెళ్లి కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిని కలుస్తుంది.కొత్తపల్లి పట్టణం దాటిన తర్వాత కరీంనగర్- జగిత్యాల రహదారి నుంచి కొక్కెరకుంట, జూబ్లీనగర్, ఎలబోతారం, ఇరుకుల్ల, దుర్శేడు, బొమ్మకల్ గ్రామ శివారు నుంచి మానేరు నది మీదుగా మానకొండూరు, ముంజంపల్లి పోరండ్ల, నుస్తులాపూర్ వద్ద రాజీవ్ రహదారితో కలుస్తుం ది. హైదరాబాద్ ను కలిపే కొత్తపల్లి- మనో హరాబాద్ రైల్వేలైన్ పూర్తయితే నగరం కనెక్టివిటీ మరింత విస్తారంగా మారుతుంది.

# వరంగల్ చిల్లీకి జియో గుర్తింపు

**వరంగల్ :** వరంగల్ చపాటా మిర్చికి జియోగ్రాఫికల్ ఐడెంటిటీ లభించింది. ఈ మేరకు భౌగోళిక గుర్తింపు సంస్థ (జియోగ్రాఫిక్ ఇండికేషన్స్ రిజిస్ట్రీ) సర్టిఫికెట్ ఇచ్చింది. దీంతో తెలంగాణ నుంచి 18వ ఉత్పత్తిగా చపాటా మిర్చి జీఐ ట్యాగ్ పొందినట్లయ్యింది. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘంతో పాటు మహబూబాబాద్ జిల్లా మల్యాలలోని జెన్నారెడ్డి వెంకటరెడ్డి హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త కె.భాస్కర్, శ్రీకొండా లక్ష్మన్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సహకారంతో చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు లభించింది.2022లోనే చెన్నైలోని ఇండియన్ పేటెంట్ సంస్థకు దరఖాస్తు చేశారు. దీంతో దాదాపు మూడేళ్లకు టపాట మిర్చికి ఆ సంస్థ జీఐ ట్యాగ్ సర్టిఫికేట్ జారీ చేయగా.. ఇకపై ప్రపంచ వ్యాప్తంగా మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉంది. చపాట మిర్చి టమాట ఎరుపు రంగులో ఉండి, తక్కువ కారంతో ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటుంది. ఇందులో ఒలియోరెసిన్ ( మిరప నుంచి తీసే నూనె) కంటెంట్ 6.37 శాతం నుంచి 6.75 శాతం వరకు ఉండి ఘాటు తక్కువగా ఉంటుంది.ఈ ఆయిల్ ను ఇంటర్నేషనల్ ఫుడ్స్ తోపాటు ఖరీదైన స్వీట్లు, కాస్మోటిక్స్, వివిధ రకాల డ్రింక్స్, మెడిసిన్ తయారీలో దీనిని వినియోగిస్తున్నారు. దీంతోనే చైనా, యూకే, యూఎస్, జర్మనీతో పాటు ఇరత యూరోపియన్ కంట్రీల్లో మంచి డిమాండ్ ఉంది.ఈ చపాటా మిర్చి ఇదివరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నడికూడ మండలంలోనే ఎక్కువగా సాగయ్యేది. అక్కడి రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసి ఇతర ప్రాంతాల రైతులకు అందించడంతో ఉమ్మడి వరంగల్ తో పాటు కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. వాతావరణం అనుకూలంగా ఉండటం, బహిరంగ మార్కెట్ లో డిమాండ్ కూడా బాగానే ఉండటంతో రైతులు చాలావరకు చపాటా వైపు మొగ్గు చూపుతున్నారు. కాగా వరంగల్ జిల్లా దుగ్గొండ మండలంలోని తిమ్మంపేట రైతు ఉత్పత్తిదారుల సంఘంతో ఈ చపాటా మిర్చికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కినట్లయ్యింది.వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో దాదాపు 300 మంది రైతులు తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని.. గ్రామంలో పండించిన మిర్చికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు. ఇప్పుడు జీఐ ట్యాగ్ తో చపాటా మిర్చికి మరింత డిమాండ్ పెరగనుంది. ఫలితంగా రైతులకు కూడా మరింత లబ్ధి చేకూరనుంది.ప్రస్తుతం హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో దాదాపు 20 వేల మంది రైతులు చపాటా మిర్చి 6,738 ఎకరాలకుపైగా సాగు చేస్తుండగా.. తిమ్మంపేట రైతుల కృషితో ఈ చపాటా మిర్చికి మంచి గుర్తింపు దక్కినట్లయ్యింది. దీంతో రైతులు నేరుగా వివిధ రాష్ట్రాలు, దేశాలకు పంట ఉత్పత్తిని ఎగుమతి చేసుకునే అవకాశం కలిగినట్లయ్యింది.బహిరంగ మార్కెట్ లో ప్రస్తుతం చపాటా మిర్చి ధర కిలో రూ.300 వరకు ఉంది. జీఐ ట్యాగ్ వల్ల కిలోకు రూ.450 నుంచి రూ.500 వరకు ధర లభించనుంది. అంతేగాకుండా రైతులు తమ సొంత లోగో, బ్రాండ్ ఏర్పాటు చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసే అవకాశం కలగడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## 217 చ.కి.మీల విస్తీర్ణంలో

# అమరావతి నిర్మాణం?

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం బాసటగా నిలవడంతో నిధుల సమీకరణ ఇప్పటికే కొలిక్కి వచ్చింది. ఏప్రిల్ మూడో వారం లోపు రాజధాని నిర్మాణ పనుల్ని ప్రధానమంత్రి చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎపి సిఆర్డిఏ కమిషనర్ కె.కన్నబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ 217 చ.కి.మీల విస్తీర్ణంతో అమరావతి ప్రజా రాజధానిని నిర్మించేందుకు ఈప్రభుత్వం తిరిగి శరవేగంగా అడుగులు వేస్తోందని చెప్పారు. దానిలో భాగంగానే అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్సు,పలు ట్రంక్ రోడ్ల నిర్మాణం,ఇతర నిర్మాణాలు,సౌకర్యాల కల్పనకు సంబంధించిన పనులకు పెద్దఎత్తున నిధులు సమీకరించి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచినట్టు వివరించారు. ఈనెలలోనే ప్రధానమంత్రి సుమారు లక్ష కోట్ల రూ.ల పనుల పున:ప్రారంభం, పనులు శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారని వివరించారు.ఇంకా పలు అంశాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలను సింగపూర్ ప్రతినిధి బృందం దృష్టికి తెచ్చారు.ప్రధాని పర్యటనపై సిఎస్ విజయానంద్ సమీక్షించారు.రాజధాని నిర్మాణ పనులను పున:ప్రారంభించడంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలకు ఈనెలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అమరావతికి రానున్న నేపధ్యంలో అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రాధమిక సమీక్ష నిర్వహించారు.అమరావతిలో ప్రధాని పర్యటన ఖరారు కావాల్సి ఉంది. ఈలోగా సంబంధిత శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటి నుండే పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని సిఎస్ అధికారులను ఆదేశించారు.ఇటీవల పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రాంతంలోనే ప్రధాని పర్యటన కార్యక్రమం ఉండే విధంగా ఆప్రాంతాన్ని 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో చదును చేయడంతో పాటు తగిన పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందని ఆదిశగా ఇప్పటి నుండే తగిన కసరత్తు మొదలు పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచించారు.డీజీపీ, సిఆర్డిఏ అధికారులు,గుంటూరు జిల్లా కలక్టర్, ఎస్పీ,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్ తదితర అధికారులు వెంటనే ఆప్రాంతాన్ని సందర్శించి ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.గతంలో రాష్ట్రంలో ప్రధానమంత్రి పర్యటనలో చురుగ్గా పనిచేసిన అధికారుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు ఆయా అధికారుల జాబితాను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వేసవి దృష్ట్యా కార్యక్రమానికి వచ్చే వివిఐపి, విఐపిలు,ప్రజలు తదితరులు అందరికీ తగిన పూర్తి వసతులు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉందని చెప్పారు.ప్రధాని పర్యటన ఖరారు కాగానే పూర్తి స్థాయిలో మరొక సారి శాఖల వారీ ఏర్పాట్లపై సమీక్షిస్తామని, ఈలోగా తగిన ప్రాధమిక కసరత్తు ప్రారంభించాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి గతంలో మాదిరి గానే సింగపూర్ ప్రభుత్వం ఏపీ ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విజ్ఞప్తి చేశారు.2014-2019లో అమరావతి ప్రజా రాజధాని నిర్మాణానికి సింగపూర్ ప్రభుత్వం ఒక కీలక భాగస్వామిగా ఉందని అదే స్థితిని ప్రస్తుతం కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈప్రభుత్వం తిరిగి అధికారానికి వచ్చిన రోజు నుండే అమరావతి రాజధాని నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఇప్పటికే అమరావతి రాజధానికి సంబంధించి కేంద్ర నిధులతో పాటు ప్రపంచ బ్యాంకు,హడ్ కో,ఎడిబి వంటి సంస్థలతో పెద్దఎత్తున నిధులు టైఅప్ చేసిందని నిధులకు ఎలాంటి సమస్య లేదని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అమరావతి రాజధాని నిర్మణ పనులను పున:ప్రారంభించేందుకు రానున్నారని సిఎస్ తెలిపారు.కావున గతంలో మాదిరే సింగపూర్ ప్రభుత్వం పూర్తిగా సహకరించేందుకు కృషి చేయాలని అన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులతో సమావేశం ఉన్నందున అన్ని అంశాలపై మరింత స్పష్టత వస్తుందని సిఎస్ విజయానంద్ చెప్పారు.రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ మాట్లాడుతూ అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెప్పారు.అమరావతి మాస్టర్ ప్రణాళికను గతంలోనే సిద్ధం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అమరావతి రాజధానిని ప్రపంచంలోనే ఒక ఉత్తమ సస్టెయినబుల్ అండ్ అత్యంత లివబుల్ సిటీగా నిర్మించేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిపారు.

# తెలంగాణలో బర్డ్ ఫ్లూ కలకలం

**హైదరాబాద్ :** బర్డ్ ఫ్లూ మళ్లీ భయపెడుతోంది. బుధవారం హైదరాబాద్ నగర శివార్లలోని ఓ ఫౌల్ట్రీ ఫారమ్ లో బర్డ్ ఫ్లూ వైరస్ నిర్దారణ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది. గత నాలుగు రోజుల క్రితం నగర శివారులోని ఓ ఫౌల్ట్రీలో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. అధికారులు చనిపోయిన కోళ్ల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించారు.ల్యాబ్ నుంచి వచ్చిన టెస్టు ఫలితాల్లో బర్డ్ ఫ్లూ అని నిర్ధారణ కావడంతో పౌల్ట్రీ ఫామ్స్ ను అధికారులు సీజ్ చేశారు. అందులో పనిచేస్తున్న వారందరి శాంపిల్స్ సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణ నేపథ్యంలో కోళ్లతోపాటు కోడి గుడ్లను కూడా ఎవరికీ అమ్మొద్దని ఫౌల్ట్రీ యాజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ నగరంలోని అధిక శాతం చికెన్ దుకాణాలకు కోళ్లు, కోడి గుడ్లు నగర శివార్లలోని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫౌల్ట్రీ ఫామ్ ల నుంచి సరఫరా అవుతుంటాయి. ప్రస్తుతం నగర శివార్లలోని ఫౌల్ట్రీ ఫామ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతోపాటు.. పలు ఫామ్ లలోని కోళ్లు బర్డ్ ఫ్లూ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ కావడంతో నగరంలోని చికెన్ ప్రియులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు ప్రస్తుతం బర్డ్ ఫ్లూగా నిర్ధారణ అయిన అబ్దుల్లా పూర్ మెంట్ ఫౌల్ట్రీ ప్రాంతాన్ని అధికారులు రెడ్ జోన్ గా ప్రకటించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా నల్గొండ జిల్లా గుండ్రాంపల్లి, దోతిగూడెంలోని మూడు ఫౌల్ట్రీ ఫామ్స్ లో బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు గుర్తించారు.

ఆయా ఫామ్స్ లో ఉన్న కోళ్లను అధికారులు జాగ్రత్తగా పూడ్చిపెట్టారు. ఆ ప్రాంతంలో ఐదు కిలో మీటర్ల వరకు రెడ్ జోన్ గా ప్రకటించారు.ఇదిలాఉంటే.. బాగా ఉడికించిన చికెన్, కోడిగుడ్లు తినడం వల్ల వ్యాధి సోకే అవకాశాలు ఏమాత్రం లేవని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు. సాధారణంగా ఈ వైరస్ లు మనుషుల్లోకి ప్రవేశించవు. కానీ, కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర ఫౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. ఒకవేళ ఈ వ్యాధి వస్తే జలుబు, జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందితోపాటు కడుపు నొప్పి, వాంతులు, అతిసారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బర్డ్ ఫ్లూ వైరస్ సోకకుండా ఉండాలంటే.. బాగా ఉండికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. ఫౌల్ట్రీ రంగంలో పనిచేసేవారు వ్యక్తిగత శుభ్రత కచ్చితంగా పాటించాలి. కోళ్ల ఫారమ్ లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవటం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవటం, ఎన్ 95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఏపీ సచివాలయం

# రెండవ బ్లాక్ వద్ద అగ్నిప్రమాదం

**అమరావతి** ఏపీ సచివాలయం రెండవ బ్లాక్ వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక అంచనా . విషయం తెలిసిన వెంటనే ఫైర్ సేఫ్టీ సిబ్బందికి ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. ఫైర్ సేఫ్టీ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదానికి గల కారణాల పై భద్రతాధికారులు ఆరా తీస్తున్నారు.



## వైజయంతిగారబ్బాయి వచ్చేది
# ఈ నెలలోనే..



నందమూరి కల్యాణ్‌రామ్ నటించిన యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. ఈ సినిమాను మేలో విడుదల చేయాలని ముందు భావించారు. కానీ రానున్న వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని ఓ పదిహేను రోజులు ముందుగానే అంటే.. ఈ నెల 18న సినిమాను విడుదల చేస్తున్నట్టు గురువారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు.
ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్‌డేట్ పోస్టర్‌లో హీరో కల్యాణ్‌రామ్ మాస్, యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నారు. క్యారెక్టర్ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేలా ఈ పోస్టర్ ఉన్నది. విజయశాంతి కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.

## ఇక మహేష్ బాబు స్పెషల్ క్యారెక్టర్స్
# మాత్రమే చేయనున్నారా.. !



సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. కృష్ణ తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చిన మహేష్ బాబు ఆనతి కాలంలోనే స్టార్ హీరోగా ఎదిగాడు. ఇప్పుడు రాజమౌళితో చేస్తున్న మూవీతో గ్లోబల్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకోవడం ఖాయం. సూపర్ స్టార్ మహేశ్ బాబుతో దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం ఎస్ఎస్ఎంబీ29 ఇటీవల ఒడిశాలో చిత్రీకరణ జరుపుకుంది. ఈ మూవీ బడ్జెట్ దాదాపు రూ. 1000 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే కథ అని, ఇందులో మహేష్ బాబు ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం జరుగుతుంది. చిత్రంలో మహేష్ బాబు పాత్ర రామాయణంలోని హనుమంతుడి నుండి స్ఫూర్తి పొందినట్లుగా ఉంటుందని అంటున్నారు. ఏదేమైన మహేష్ బాబు సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు ఇండస్ట్రీలో చాలా కాంపిటీషన్ ఉంది కాబట్టి రానున్న రోజులలో మహేష్ బాబు తన పాత్రలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నారని అర్థం అవుతుంది. ఇక మీదట చేయబోయే సినిమాలతో మంచి విజయాలను సాధించి ఇండియాలో నెంబర్ వన్ పొజిషన్ కి చేరుకునే విధంగా మహేష్ బాబు ప్లాన్ చేసుకుంటున్నాడట. ఈ క్రమంలో ఇప్పటి వరకు ఆయన చేయనటువంటి కొన్ని స్పెషల్ క్యారెక్టర్స్ ను చేయాలని కోరుకుంటున్నారు మహేష్ బాబుతో సినిమా చేయాలని చాలా మంది దర్శకులు కోరుకుంటున్నారు. వారందరు కూడా మహేష్ బాబు పాత్ర విషయంలో కొంత దృష్టి పెట్టి సూపర్ స్టార్‌ని మెప్పిస్తే ఇక తిరుగుండదు. ఇప్పుడు స్టార్ హీరోలందరూ వాళ్ళని వాళ్ళు స్టార్లుగా ప్రూవ్ చేసుకోవాలని చాలా తాపత్రయపడుతున్నారు. మహేష్ బాబు సైతం వాళ్ళందరికి పోటీని ఇస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో మహేష్ బాబు తన పాత్రలపై ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నట్టు అర్థమవుతుంది

## టిల్లుకు మించి జాక్ నవ్విస్తాడు



'సిద్ధులాంటి నటుడితో పనిచేయడం ఏ దర్శకుడికైనా సులభంగా ఉంటుంది. ప్రతీ సీన్‌లో అద్భుతంగా నటిస్తాడు. ఈ సినిమా విషయంలో రైటింగ్ స్టేజీ నుంచే సిద్ధు బాగా ఇన్‌వాల్వ్ అయ్యాడు. జాక్ క్యారెక్టరైజేషన్, డైలాగ్ మాడ్యులేషన్‌లో సిద్ధుకే స్వేచ్ఛనిచ్చాను' అన్నారు బొమ్మరిల్లు భాస్కర్. ఆయన దర్శకత్వంలో సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'జాక్-కొంచెం క్రాక్'. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. ఈ నెల 10న విడుదలకానుంది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మనలో ప్రతీ ఒక్కరిలో జాక్ ఉంటాడని, ఆ జాక్ ఎవరనేది ఎవరికి వాళ్లే తెలుసుకోవాలని, ఈ సినిమాలో భావోద్వేగాలతో పాటు చక్కటి సందేశం ఉంటుందని బొమ్మరిల్లు భాస్కర్ అన్నారు. టిల్లు ఏ మీటర్‌లో ఉంటుందో అంతకు మించి జాక్ పాత్ర ఉంటుందని, ఇంటర్వెల్‌లో వచ్చే చార్మినార్ ఎపిసోడ్ ఇంటర్నేషనల్ రేంజ్‌లో ఉంటుందని, కథలోని ట్విస్టులు ఉత్కంఠను పంచుతాయని హీరో సిద్ధు జొన్నలగడ్డ తెలిపారు. బొమ్మరిల్లు భాస్కర్ వంటి గొప్ప దర్శకుడితో పనిచేయడం ఆనందంగా ఉందని, సిద్ధు నుంచి ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నానని కథానాయిక వైష్ణవి చైతన్య చెప్పింది. భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, రథన్, అచ్చు రాజమణి, రచన-దర్శకత్వం: బొమ్మరిల్లు భాస్కర్.



## ఇది ఊహించని అదృష్టం

' 'ఓదెల రైల్వే స్టేషన్' లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.' అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం 'ఓదెల 2'.ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు.

దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో డి.మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హెబ్బాపటేల్ విలేకరులతో ముచ్చటించారు.' 'ఓదెల రైల్వే స్టేషన్'కీ ఈ సినిమాకు అస్సలు సంబంధం లేదు. ఫస్ట్‌పార్ట్ అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇదేమో సూపర్ నాచురల్ థ్రిల్లర్. 'ఓదెల'కంటే ఇది మచ్ బిగ్గర్. ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి ఇందులో. ఇందులో నా సిస్టర్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు తమన్నా. మా ఇద్దరి కాంబినేషన్ సీన్స్ కూడా ఉంటాయి. ఫస్ట్‌పార్ట్‌లో నా పాత్ర ఎంత ఇంపాక్ట్ చూపించిందో.. ఈ సెకండ్ పార్ట్‌లో కూడా అంత ఇంపాక్ట్ చూపిస్తుంది. నటిగా నా స్థాయిని, నాపై నాకు నమ్మకాన్ని పెంచిన పాత్ర ఇది. సంపత్‌నంది నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననే అనుకుంటున్నా. నటిగా తమన్నా నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. అశోక్‌తేజ క్లారిటీ ఉన్న దర్శకుడు. ఆయనతో పనిచేయడం ఓ మంచి ఎక్స్‌పీరియన్స్.' అంటూ చెప్పుకొచ్చారు హెబ్బా పటేల్.

## అందరికీ నచ్చే
# ఎమోషనల్ థ్రిల్లర్



'మెడికోలైన కార్తీక్, అంజలి ప్రేమించుకొని పెళ్లి చేసుకుంటారు. ఇద్దరూ డాక్టర్లుగా సెటిల్ అవుతారు. అయితే అంజలి అనుకోకుండా అనారోగ్యపాలవుతుంది. ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్‌లోనే చూసుకోవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో కథ సాగుతుంది. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా శారీరక సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. కష్టాన్ని కూడా ఇష్టంగా భరిస్తాం. ఈ కథలోని ఆ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్సే అద్భుతంగా అనిపించాయి. అరేండ్ల క్రితం ఓ రెస్టారెంట్‌లో దర్శకుడు డా.అనిల్‌విశ్వనాథ్ ఈ కథ గురించి చెప్పారు. కథ ఆసాంతం విన్నాక, యూనిక్‌గా అనిపించింది. షూటింగ్ ఫస్ట్‌డేనే అర్థమైపోయింది.. దర్శకుడు అనిల్ కచ్చితంగా సినిమాను బాగా తీయగలడని.' అని హీరో నవీన్‌చంద్ర అన్నారు. ఆయన హీరోగా, నటించిన చిత్రం '28 డిగ్రీస్ సెల్సియస్'. 'మా ఊరి పొలిమేర'ఫేం డా.అనిల్ విశ్వనాథ్ దర్శకుడు. సాయి అభిషేక్ నిర్మాత. నేడే సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం నవీన్‌చంద్ర విలేకరులతో మాట్లాడారు. ' ఓ బుక్‌లో ఉన్న థియరీని తీసుకొని దాన్ని సినిమాటిక్‌గా మలిచారు దర్శకుడు అనిల్ విశ్వనాథ్. వైజాగ్, జార్జియా.. ఈ రెండు ప్రాంతాల్లో ఈ కథ జరుగుతుంది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి చేసిన సినిమా ఇది. తప్పకుండా ఆడియన్స్ ఆదరిస్తారని నమ్మకం ఉంది.' అని ఆశాభావం వ్యక్తం చేశారు నవీన్‌చంద్ర

# నిహారిక
# కొత్త సినిమా

గత ఏడాది 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో నిర్మాతగా మంచి విజయాన్ని దక్కించుకుంది నిహారిక కొణిదెల. స్వీయ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై నూతన తారాగణంతో ఈ సినిమాను తెరకెక్కించారు.

తాజాగా నిహారిక నిర్మాతగా రెండో చిత్రాన్ని మొదలుపెట్టబోతున్నారు. సంగీత్ శోభన్ కథానాయకుడిగా నటించనున్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకురాలు. సంగీత్‌శోభన్ సోలో హీరోగా నటించనున్న తొలి చిత్రమిదే కావడం విశేషం. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.
దర్శకురాలు మానసశర్మ గతంలో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్‌సిరీస్‌కి రచయితగా, 'బెంచ్‌లైఫ్' సిరీస్‌కి దర్శకురాలిగా పనిచేశారని, ఈ చిత్రం ద్వారా ఫీచర్‌ఫిల్మ్ డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారని మేకర్స్ తెలిపారు.

